నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 31, ఆగస్టు 2023

15వ డివిజన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ మహానగరపరిధిలోని 15 వడివిజన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం రెండుపడకల గదుల ఇళ్లు మంజూరు చేయ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బీఆర్ ఎస్ కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



రాష్ట్ర హ్యాండ్‌బాల్ కోచ్‌గా విష్ణువర్ధన్

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ హ్యాండ్ బాల్ పురుషుల జట్టు కోచ్‌గా విష్ణువర్ధన్ నియమించినట్లు సాట్ డిప్యూటీ డైరెక్టర్ ధనలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.జమ్మూ కాశ్మీర్ లో సెప్టెంబర్ ఒకటి నుంచి ఏడవ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ పోటీలకు హనుమకొండ హ్యాండ్‌బాల్ అకాడమీ కోచ్ విష్ణువర్ధన్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ ను హ్యాండ్‌బాల్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు, సాట్ అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్, హనుమకొండ క్రీడాభివద్ధి అధికారి అశోక్ కుమార్, హనుమకొండ ఇంచార్జ్ డివైఎస్ఓ అనిల్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అజీజ్ ఖాన్, కైలాస్ యాదవ్, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, కోచులు బుధవారం అభినందించారు.



ల్యాండ్రోమార్ట్ పనుల్లో వేగం పెంచండి

పనుల పురోగతిని పరిశీలన కలెక్టర్ పట్నాయక్, కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

అభివృద్ధి పనుల్లో వేగంపెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ షేక్‌రిజ్వాన్ బాషాతో కలిసి గ్రేటర్ వరంగల్‌లోని 11వ డివిజన్ పోతననగర్‌లో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న ల్యాండ్రోమార్, సెకండరీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా పూర్తిచేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీపథకం కింద రూ.3కోట్ల వ్యయంతో ఏర్పాటుచేస్తున్న లాండ్రోమార్ట్ పనుల్లో మిషనరీ ఇన్‌స్టాలేషన్ సివిల్ వర్క్ పూర్తయ్యాయని, ఎలక్ట్రికల్‌తోపాటు మిగిలి ఉన్న ఫర్నీషింగ్ పనులు త్వరితంగా పూర్తి చేయాలన్నారు.

రూ.2 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సెకండరీ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్ పనులలో సివిల్ వర్క్ పూర్తయిందని, వెంటనే యంత్రాలను బిగించాలని, ట్రాన్స్‌ఫర్మేషన్ కు వెనుక భాగంలో గల నాలాకు రిటైనింగ్‌వాల్ ఏర్పాటు చేయాలని, ఇరువైపులా మొకలతో సుందరీకరణ చేపట్టాలని ఈసందర్భంగా అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈ లు రాజయ్య, నంజయ్ కుమార్, స్మార్ట్ సిటీపీఎంఈ ఆనంద్‌ఓలేటి, అసిస్టెంట్ ఇంజనీర్, గుత్తేదారు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీకి ముగ్గురి పేర్లతో కాంగ్రెస్ జాబితా

సెప్టెంబర్ మొదటి వారంలో ప్రకటన ..?



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ టికెట్‌లను ఆశిస్తూ నియోజకవర్గాల వారీగా దరఖాస్తులు చేసుకున్న వారి జాబితాను కుదించి నియోజకవర్గానికి ముగ్గురు పేర్లను టీపీసీసీ ఎన్నికల కమిటీ రూపొందించినట్లు తెలిసింది. ఈ జాబితాను ఎఐసిసికి పంపుతున్నట్లు సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మూడు నియోజకవర్గాలకు కేవలం ఒకే ఒక్క పేరును ఎంపికచేసి పంపినట్లు తెలుస్తుంది. ములుగు, నర్సంపేట, భూపాలపల్లి నియోజకవర్గాలలో కేవలం ఒక్కొక్కరి పేరునే పేర్కొనట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఒకటి, రెండు నియోజకవర్గాల విషయంలో కొంత సందిగ్ధత చోటు చేసుకున్నట్లు సమాచారం. సెప్టెంబర్ మొదటి వారంలో కాంగ్రెస్‌పార్టీ తొలి జాబితాను విడుదల చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కుటుంబంలో ఒక్కరికే పార్టీ టికెట్ ఇస్తారా ? లేక ఇద్దరికీ ఇస్తారా ? అనే విషయంలో హైకమాండ్‌దే తుది నిర్ణయమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కరి పేరునే ఎంపిక చేసి, మిగతా నియోజకవర్గాలకు ముగ్గురి పేర్లను ఎంపిక చేసి ఎఐసిసి పరిశీలనకు పంపినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ టికెట్‌లకు సంబంధించి ఆయా నియోజకవర్గాల్లో తీవ్ర పోటీ నెలకొంది. ఒక్కో నియోజకవర్గానికి ఐదుగురి కంటే ఎక్కువ మంది అభ్యర్థులు సైతం పోటీ పడ్డ దాఖలాలు లేకపోలేదు. సెప్టెంబర్ మొదటి వారంలో తొలి జాబితాను ప్రకటించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

మూడు నియోజకవర్గాల్లో ఒక్కొక్కరే..

ములుగు (ఎస్టీ), నర్సంపేట, భూపాలపల్లి నియోజకవర్గాలకు ఒక్కొక్కరి పేరునే ఖరారు చేసినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ములుగు (ఎస్టీ) నుండి సీతక్క, నర్సంపేట నుండి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, భూపాలపల్లి నుండి గండ్ర సత్యనారాయణరావుల పేర్లను ఖరారు చేసిన పంపినట్లు సమాచారం.

వర్ధన్నపేటపై పట్టు..

వర్ధన్నపేట (ఎస్సీ) నియోజకవర్గం నుండి మూడు పేర్లను ఖరారు చేశారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, బక్కా జడ్సన్‌ల పేర్లు ఖరారైనట్లు సమాచారం. తాజాగా కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు పేరును కూడా ఈ జాబితాలో పేర్కొనాలని పట్టుపడుతున్నట్లు సమాచారం. టిపిసిసి ఎన్నికల కమిటీ ఆమోదిస్తే వర్ధన్నపేట నియోజకవర్గానికి నలుగురు అభ్యర్థులను పంపించే అవకాశం లేకపోలేదు.

ఇద్దరికీ పార్టీ టికెట్‌లపై ఉత్కంఠ

టిపిసిసి ఎన్నికల కమిటీలో ఒకే కుటుంబంలో రెండు పార్టీ టికెట్‌లపై వాడివేడి చర్చ జరిగినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 'కొండా' దంపతులు రెండు నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఆశిస్తున్నారు. మాజీ మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశిస్తు దరఖాస్తు చేసుకున్నారు. సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పరకాల నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశిస్తూ దరఖాస్తు చేశారు. ఎఐసిసి కుటుంబంలో ఇద్దరికి పార్టీ టికెట్లు ఇచ్చే అవకాశమిస్తే 'కొండా' దంపతులకు రెండు నియోజకవర్గాలు దక్కే అవకాశముందని ప్రచారం జరుగుతుంది. లేనిపక్షంలో వరంగల్ తూర్పులో కొండా సురేఖకు ఒక్కరికే పార్టీ టికెట్ దక్కుతుందని వారి అనుచరులు ఆశాభావంతో వున్నారు. ఏదేమైనా పార్టీ టికెట్ విషయంలో కుటుంబంలో ఒక్కరికా ? ఇద్దరికా ? అనేది ఎఐసిసి హైకమాండ్ నిర్ణయిస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

నియోజకవర్గం	జాబితాలోని అభ్యర్థులు
వరంగల్ పశ్చిమ	నాయినిరాజేందర్‌రెడ్డి, జంగా రాఘవరెడ్డి
వరంగల్ తూర్పు	కొండా సురేఖ, ఎర్రబెల్లిస్వర్ణ, అజ్మతుల్లా హుస్సేనీ
జనగామ	కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, లింగాజీ
పాలకుర్తి	హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్
స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ)	సింగాపురంఇందిరా, దొమ్మాటి సాంబయ్య
వర్ధన్నపేట (ఎస్సీ)	సిరిసిల్ల రాజయ్య, నమిండ్ల శ్రీనివాస్, బక్కా జడ్సన్
ములుగు (ఎస్టీ)	ధనసరి సీతక్క
నర్సంపేట	దొంతి మాధవరెడ్డి
పరకాల	కొండా మురళీధర్‌రావు, ఇనుగాల వెంకట్రాంరెడ్డి
భూపాలపల్లి	గండ్ర సత్యనారాయణరావు
మహబూబాబాద్	పోరిక బలరాంనాయక్, బెల్లయ్యనాయక్, మురళీనాయక్
డోర్నకల్	రామచంద్రునాయక్, నెహ్రూనాయక్, భూపాల్‌నాయక్

సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హనుమకొండ

పాఠశాల విద్యాశాఖలోభాగమైనసమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అప్పటి వరకు మినిమం టైం స్కేల్ అమలు చెయ్యాలని సిపిఎం హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం హన్మకొండ, వరంగల్ జిల్లా జాక్ ఆధ్వర్యములో రిలే నిరాహారదీక్ష, నిరసన ఉద్యమం జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్‌వద్ద నిర్వహించారు. ఈ శిబిరాన్ని బొట్ల చక్రపాణి సందర్శించి మద్దతు తెలుపుతూ విద్యాశాఖ సమగ్ర శిక్ష 9 విభాగాలు డిపిఓ కార్యాలయ సిబ్బంది, సిస్టం అనలిస్ట్, ఎపిఓ, టెక్నికల్ పర్సన్‌లు, డేటాఎంట్రీ, మండలవిద్యాశాఖస్థాయిలోని ఎంఐఎస్, సీఓ, సిఆర్పీ, ఐఈఆర్పి, పిటిఐ, మెసెంజర్, కేజీబీవీ, యుఆర్‌ఎస్ తదితర సిబ్బంది పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో గత 15ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ విద్యాకార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి అని వారి పోరాటానికి తమమద్దతు ఉంటుందన్నారు.

దీక్షా శిబిరాన్ని సందర్శించిన నాయకులు

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన కార్యక్రమానికి బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధికార ప్రతినిధి రాకేష్‌రెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యా కార్యక్రమాలలో పనిచేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయకుండా కేంద్రంపై నెపంనెట్టడం సరియైనదికాదని, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న వీరికి ఉద్యోగ భద్రత, మినిమం టైమ్‌స్కేల్ కల్పించకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడగమనడం హాస్యాస్పదని ఎద్దేవాచేశారు. బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో సమగ్రశిక్ష కాంట్రాక్ట్‌ఉద్యోగులను రెగ్యూలరైజ్ పొందుపరుస్తామని తెలిపారు. వీరి ఉద్యోగాలకు 60 శాతం వాటా కేంద్రప్రభుత్వం ఇస్తున్నా 40శాతం వాటాతో రాష్ట్ర ప్రభుత్వం కనీసం మినిమం టైం స్కేలు వర్తింపచేయలేని బీఆర్‌ఎస్ అసమర్ధప్రభుత్వం రాష్ట్రంలో ఉందని విమర్శించారు. బీఎస్‌పీ నాయకులు డాక్టర్ మదన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వమైతే సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు టిపస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పులసతీష్, టిపిటిఎఫ్ బాధ్యులు సత్యనారాయణ తదితర ఉపాధ్యాయ సంఘనేతలు, మానవ హక్కుల నేత భాదావత్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ పై చిత్తశుద్ధి ఉంటే సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చెయ్యాలని డిమాండ్ చేసారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు తక్షణమే ప్రభుత్వం నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ హన్మకొండ, వరంగల్ జిల్లాల జాక్ నాయకులు కనకయ్య రాజు, శశిధర్, ఎం శ్రీనివాస్, మొగిలిచెర్ల శ్రీనివాస్, స్వాతి, మనోజ, ఉమ తదితర నాయకులు, జిల్లాలలోని అన్ని మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

చావుబతుకుల మధ్య ములుగు వాసి

ఆదుకోవాలని కుటుంబసభ్యుల వేడుకోలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ములుగు జిల్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి విష్ణు (40) కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల అతనికి ఒక్కసారిగా బీపీ పెరగడంతో ఇంట్లో కుప్పకూలి పోయాడు. దీంతో కుటుంబసభ్యులు వెంటనే అతన్ని స్థానిక హాస్పిటల్‌కు తీసుకెళ్లగా, వారు హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. తర్వాత నాగోల్‌లోని ఓ ఆస్పత్రికి విష్ణును తరలించగా, అక్కడ అతన్ని పరీక్షించిన డాక్టర్లు బీపీ పెరగడం వల్ల మెదడులో నరాలు చిట్లిపోయాయని చెప్పారు. అర్జెంట్‌గా ఆపరేషన్ చేయాలని, అందుకు రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఒక ఆపరేషన్ పూర్తయిందని, ఇందులో పేషెంట్ పుర్రెను తొలగించారని కుటుంబసభ్యులు వెల్లడించారు. దీనికి రూ.5 లక్షలు ఖర్చు అయిందన్నారు.

అత్యవసరంగా మరో ఆపరేషన్ చేయాలని, అందుకు రూ.10లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారన్నారు. కూలి పనులు చేసుకొని బతికే తమ వద్ద అంత డబ్బు లేదని, దాతలు ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, అకౌంట్ నంబర్: 73094158726, ఐఎఫ్‌సీ కోడ్ ఏపీజీవీ0005140 లేదా ఫోన్ పే, గూగుల్ పే నంబర్ 81068 93484కు డబ్బులు పంపాలని కోరారు. బాధితుడికి భార్య, ఒక పాప, బాబు ఉన్నారు.

ముక్తీశ్వరాలయంలో వేలం ఆదాయం రూ.36,19,716

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వరావు దేవస్థానంఆలయ పరిధిలో దుకాణాలు వివిధరకాల సముదాయాలకుబుధవారందేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస రావు ఈవో మహేష్ ఆధ్వర్యంలో వేలంనిర్వహించారు. కాగా రూ.36, 19,714 లు ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. గత ఏడాది రూ.31,88,400 ఆదాయం వచ్చిందనితెలిపారు. బొమ్మలు, గాజులు, కొబ్బరి ముక్కలు, అమ్మవారి చీరలు ఫోటోలు, ఫోటోలు తీసుకునే హక్కు, ఇతర దుకాణ సముదాలకు వేలం నిర్వహించారు. మిగతా వాటికి వేలంలో తగినపాట రాకపోవడంతో వాయిదా వేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వసంత మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మమతా నాగరాజు, దేవస్థానం డైరెక్టర్లు సమ్మయ్య, రామ్ రెడ్డి, దేవేందర్ వెంకటస్వామి రాజయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి మెమోలు జారీ

కొడిశల పీహెచ్‌సీని సందర్శించిన డీడీఎంహెచ్‌ఓ కోరం క్రాంతి

నవతెలంగాణ ఎఫెక్ట్..



నవతెలంగాణ-తాడ్వాయి

పదకొండు దాటినా పత్తాలేరు.. తీరు మారేది ఎన్నడో ? అనే శీర్షికన నవతెలంగాణలో బుధవారం ప్రచురితమైన కథనంకు అదే రోజు అధికారులు స్పందించారు. ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కోరం క్రాంతి కొడిశల ప్రాథమిక ఆ రోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు. ల్యాబ్, ఫార్మసీని సందర్శించారు. విధులకు డు మ్మా కొడుతున్న వైద్యుడు, ల్యాబ్ టెక్నీషియన్, మరో సిబ్బందితో కలిపి ముగ్గురికి మెమోలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్వో కోరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతంలో వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యం కోసం వచ్చే రోగుల పై చిరాకు చూపించొద్దని చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు పిహెచ్‌సిల్లోనే ప్రసవయ్యే లా చూడాలని తెలిపారు. ఇంకోసారి విధులకు డుమ్మా కొడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎర్రజెండా లక్ష్యంగా పోరాడినవ్యక్తి సారయ్య

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం



కార్మిక,పేదల హక్కులకోసం కడవరకు పోరాడిన యోధుడు గ్యానం సారయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ (ఎం) కార్యాలయంలో గ్యానం సారయ్య 2వ వర్ధంతి సభను నిర్వ హించారు. ఈ సందర్భంగా సారయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మా ట్లాడుతూ అమర జీవి సారయ్య శ్రమజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాటా ల్లో ముందుండి నడిపించేవాడు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం లక్ష సాధన కోసం పనిచేసిన వ్యక్తి అన్నారు. సారయ్యలేమి శ్రమజీవులు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. ఆయన లక్ష్యసాధన కోసం నిరంతరాయంగా కృషి చేస్తాం అన్నారు. సారయ్య శ్ర మజీవుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన పోరాట యోధుడు అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరుగని పోరాటం చేసి జీవిత చివర అంకం వరకు ఎర్రజెండాను వీడని వ్యక్తి అన్నారు. ఆయన ఆశయాన్ని ముందుకు నడిపి ఎర్రజెండాను పల్లెల్లో బలోపేతం చేసిన నాడే గ్యానం సారయ్యకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దావూద్, ఆదినారాయణ,నరసింహచారి, సంజీవ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రమ దోపిడికి గురవుతున్న కార్మికులు : సీఐటీయూ

నవతెలంగాణ-మట్టెవాడ



వివిధషాపులలో గుమస్తాలుగా, హెల్పర్స్‌గా పని చేస్తున్న కార్మికులకు కనీ స వేతనాలు లేక శ్రమ దోపిడీకి గురవు తున్నారని సీఐటీయూ వరంగల్ జిల్లా కా ర్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. వ రంగల్ పాత బీట్‌బజార్లో వివిధ షాపుల్లోపనిచేస్తున్న షాపుగుమాస్తా కార్మికులకు కనీసవేతనాల క్యాంపేయిన్ సర్వేను సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈసర్వే పాత బీటు బజార్ నుండి బట్టల బజారు మీదుగా సర్వేకొనసాగింది. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వివిధ షాపులలో పనిచేస్తున్న గుమస్తా కార్మికులకు కనీస వేతనాలుఅమలు కావడం లేదు వీరంతా సేల్స్ మేన్స్ హెల్పర్స్ అకౌంటెంట్ మేనేజర్ గా పనిచేస్తు న్నారనీ వీరికి ఈఎస్ఐ, పీఎఫ్, బోనసు సర్వీసు, పనిభద్రత, పనిగంటలు, కనీస వేతనాలు అమలు కావడంలేదని సర్వేలో వెల్లడైందని అన్నారు. షాపులో పనిచేస్తున్న గుమస్తా కార్మికులు గుర్తింపు కార్డులు లేవు 30 ఏళ్లుగా పనిచేస్తున్నా అతనికిచ్చే వేతనము రూ.15వేలు మాత్రమే అతి తక్కువ వేతనం రూ.6వేలు తీసుకొని యాజమాన్లు వద్ద పని స్తున్నారని షాపుల్లో పనిచేస్తున్నట్టుగా ఎలాంటి గుర్తింపు లేదనీ అతి తక్కువ వేతనం తీసుకొని రోజుకు పది నుండి 12గంటలు పని చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. మహిళా గుమాస్తా కార్మికులకు కనీస వేతనాలు నాలుగు వేల రూపాయల నుండి 6000 వరకు మాత్రమే వేతనము తీసుకొని పనిచేస్తున్నారనీ మహిళా కార్మికులకు పని భద్రత కరువైందన్నారు. రాత్రి 9 గంటల వరకు కూడా పనిచేస్తున్నారనీ పని వద్ద వసతులు లేవని యాజమాన్లను జీతం పెంచమని అడిగితే రెండేళ్లకు ఒకసారి రూ. 500 ల నుండి వెయ్యిరూపాయల వరకే పెంచుతున్న టువంటి పరిస్థితి ఉందనీ అన్నారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భరమై నటువంటి జీవితాలు నడుపుతున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసవేతనాలు అమలు కావడంలేదన్నారు. ఇండ్ల కిరాయిలు , కరెంటు బిల్లులు కట్టలేక పిల్లలను చదువు పిచ్చుకోలేక కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగామారిందన్నారు. జీతం పెంచమని అడిగితే మీఇష్టం ఉంటేఉండండి లేదంటే వెళ్ళమని యాజమాన్లు నిర్బంధం తోని పనిచేయుచున్నటువంటి పరిస్థితి ఉంటుందనీ లేబర్‌ఆఫీసర్లు తనిఖీ లు దరిదాపులో కూడా లేవన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని యాజమాన్లకు ఈ సర్వే ద్వారా డిమాండ్ చేశారు. కనీసవేతనం పెరిగేంతవరకు పోరాటం చేయా లని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు గున్నాల ప్రభాకర్, ఎం.ఉపేందర్, సాజియా, యాకుపాషా, దివ్య ,సరిత ,సౌమాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. డివిజన్‌కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశా నికి మంద మహేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండి, ప్రజలను తిరోగమన వైపు నడిపిస్తుందని, కుల, మతాల విద్వేషాలను రెచ్చగొట్టి, మతచిచ్చు పెడుతుందన్నారు. ప్రశాంత మణిపూర్ రాష్ట్రంపై కార్పొరేటర్ల కన్నుపడి, రెండు జాతుల మధ్య బీజేపీ కొట్లాటలు పెట్టించిందని విమర్శించారు. దేశభక్తి పేరుతో దేశంలో ఉన్న అన్ని నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరుస్తుందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్యాస్ ధర తగ్గించారన్నారు. పెంచింది కొండంతైతే తగ్గించింది గోరంత అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో గతంలో కేసీఆర్ ఎన్నికల మునుపు ఇచ్చిన వాగ్దానాలు దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరిచారని, గృహలక్ష్మీ పథకానికి ఇప్పటికీ మోక్షం లేదన్నారు. దళిత, బీసీ, మైనార్టీ బందు అని కొద్దిమందికే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, దరఖాస్తు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పదేండ్ల కాలంలో నిత్యావసర సరుకులపై పెంచిన ధరలు తగ్గించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సెప్టెంబరు 1తేదీ నుండి 7వతేదీ వరకు సీపీఎం ఆధ్వర్యంలో వరుస నిరసన కార్యక్రమాలు ర్యాలీలు జరుగుతాయని, ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి గొప్ప వరం

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ గొప్ప వరం అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ, షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని 112మంది లబ్ధిదారులకు రూ.1,12,12,992 విలువ గల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో నడుస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసి గండి మంగమ్మ యాదగిరి, తహశీల్దార్ వినయలత ,ఎంపిడిఓ సురేందర్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మీ, ప్రజాప్రతినిధులు , ముఖ్యనాయకులు, పార్టీ శ్రేణులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్‌లో రౌడీ షీటర్ హత్య కలకలం

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్‌నగరంలో రౌడీ షీటర్ హత్య బుధవారం కలకలం రేపింది. వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్‌కు చెందిన రౌడీషీటర్ నజీర్ దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు స్థానికల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ చెందిన నలుగురు ఇనుప రాడ్లతో రౌడీ షీటర్ నజీర్ తలపై కొట్టడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఉత్తరప్రదేశ్ వ్యక్తులకు చనిపోయిన నాజీర్‌కు మద్యం తాగుతున్న సందర్భంలో గొడవ కావడంతో నలుగురు కలిసి బలమైన ఇనుపరాడ్లతో కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే చనిపోయినట్లుగా పోలీసులు ఒక అంచనాకు వచ్చారు. వరంగల్ రైల్వే స్టేషన్ సెకండ్ ప్లాట్ ఫారం వైపు ఉన్న బార్‌షాప్ వద్ద మంగళవారం అర్ధరాత్రి నజీర్‌కు ఉత్తర ప్రదేశ్ కు చెందిన నలుగురు వ్యక్తులకు మాటమాట పెరిగి మద్యం మత్తులో ప్రారంభమైన గొడవ పెరిగిపెద్దదిగా మారినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బతుకు దేరువు కోసం ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన వారు శివనగర్‌కు చెందిన స్థానిక వ్యక్తిని చంపి వేయడం శివనగర్లో చర్చనీయాంశంగా మారింది. బతుకు దెరువు కోసం వచ్చిన ఉత్తరప్రదేశ్ కు చెందిన వారికి ట్రెన్స్‌లో కీ చైన్స్ లాంటి చిరు వ్యాపార నిమిత్తం నజీర్ డబ్బులను అప్పుగా ఇస్తూ వసూలు చేసుకొంటాడు. కొంతకాలం నుండి డబ్బులివ్వకుండాతప్పించుకు తిరుగుతున్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన నలుగురు వ్యక్తులను మంగళవారం రాత్రిపట్టుకొని నిలదీయడంతో మాట మాట పెరిగి హత్యకు దారితీసిన్నట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. డబ్బులు గట్టిగా అడిగిన క్రమంలో ఉత్తరప్రదేశ్ నలుగురు ముఠా సభ్యులు ఇనుప రాడ్లతో బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై రక్తం మడుగులో కొట్టుకొని చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత నిందితులు అక్కడ నుండి పరారైనట్లు పోలీసులు నిర్ధారించారు. హత్య ఉదంతంపై మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి రెండవ విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్

సెప్టెంబర్ 1వ తేదీ వరకు వెబ్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వ ప్రైవేటు వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ ప్రవేశాలకు రెండవ విడత కౌన్సిలింగ్ నోటిఫికేషన్ ను కాళోజి వైద్య ఆరోగ్య విశ్వవిద్యాలయం బుధవారం విడుదల చేసింది. మొదటి విడత అనంతరం ఖాళీగా ఉన్న సీట్ల ను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. కళాశాల వారిగా సీట్లఖాళీల వివరాలను వెబ్ సైట్ లో పొందుపరిచారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెప్టెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 1గంట వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ **www.knruhs.telangana.gov.in** లో చూడవచ్చని తెలిపారు.

'సహృదయ'లో ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్‌సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వయో వృద్ధులకు సేవలందించేందుకు సంచార వాహనం ద్వారా సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బుధవారం సహదయ అనా థ వద్ధ ఆశ్రమంలో వృద్ధులకు బిపి, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ సిహెచ్.సంధ్యారాణి, రెడ్ క్రాస్ డాక్టర్ టి.మదన్‌మోహన్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రగతి ఆటో డ్రైవర్స్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను ప్రగతి ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసామని అధ్యక్షుడు జన్ను సంజీవ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఆఫీస్ లో అవగాహన సదస్సులో భాగంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను పూల మొక్కతో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింద అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ఆటోడ్రైవర్ యూనియన్ ఉపాధ్యక్షులు ఎస్కే రఫిక్, కార్యదర్శి జనగాని యాదగిరి , సహాయ కార్యదర్శి సిలువేరు సుధాకర్, కోశాధికారి జనగాని కుమార్, ప్రచార కార్యదర్శి అనిల్, కార్యవర్గ సభ్యులు కేతిరి కిట్టు, తుల శివకృష్ణ, గుంజ పరుశురాం, ఎండి నయీమ్ జి తదితర సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని అయోధ్య నగర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తేజావత్ మురళి, బట్టు మోహన్, బానోత్ వీరన్న, బట్టు నంద, బానొత్ బద్రమ్మ, దాధావత్ బద్రమ్మ బాధావత్ బద్రమ్మ, గుగులోత్ శ్రీవాణి, గుగులోత్ సాంభ, రాజ్ కుమార్, బానోత్ మమత, అరుణ, భూక్య రజిత, గనిపాక నర్సయ్య, చెలుపూరి బిక్షపతి, పుప్పాల నర్సయ్య, గుగులోత్ రాజేష్, బరిగెల స్వామి. తదితరులు ఉన్నారు.

బయో మెట్రిక్ పరికరాలు పెంచాలి



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ఇండియా పోస్ట్ ఆఫీస్ ఉప తపాలా కార్యాలయంలో పింఛన్లు తదితర పనులు వేగవంతం చేయాలని, అవసరమైతే బయోమెట్రిక్ పరికరాలను పెంచాలని సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు తెలిపారు. ఆసరా పింఛన్ల ప్రక్రియ ఆలస్యం అవుతుందని ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి పోస్ట్ ఆఫీస్ అధికారులు,సిబ్బంది తో మాట్లాడి బయోమెట్రిక్ పరికరాలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, ఇజ్జగిరి సాంబరాజు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

మండల కేంద్రంలోని వర్ధినేని అమృతమ్మ బుధవారం మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు కుమార్, అర్షందర్గస్వామి, మునిగే శ్రీకాంత్, బోట్ల శ్రీకాంత్, చిన్నపెల్లి అజయ్ ఉన్నారు.

స్వీట్ హౌస్ సెంటర్‌లపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ప్రజలు తినే ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్వీట్ హౌస్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి ఫుడ్ సేఫ్టీ, అండ్ కంట్రోల్ అధికారులకు బుధవారం హనుమకొండలో బహిరంగ లేక విడుదల చేశారు. స్వీట్ హౌస్ ల వద్ద స్వీట్ తయారు చేసేవారు చేతులకు బ్లౌజులు పెట్టుకోవడం లేదని, రెండు చేతులతో లడ్డూలను తయారు చేస్తున్నారని తయారుచేసిన స్వీట్ పై ఈగలు వాలడం దుమ్ము పడటం, వాటిలో బ్యాక్టీరియా చేరడం జరుగుతుంది అని, బాగా మరిగించిన ఆయిల్‌లోనే సమోసాలు, పకోడీ,మిర్చీలు, కాల్చడం, మరిగించిన నూనెను మళ్లీ తెల్లారివాడటం ఇష్టానుసారంగా రేట్లుపెంచి అమ్మటం జరుగుతుంది అన్నారు . రోడ్లమీద జిలేబిలు తయారు అదే పద్ధతిలో జరుగుతుంది అని నాలాల పైన పక్కన స్వీట్ హౌస్ నిర్వహణ చేయడం వల్ల అందులో ఉన్న దుర్గంధము ఈగలు దోమలువాటి మీద చేరుతున్నాయి అన్నారు.బేకరీలలో నిలువ ఉంచిన పదార్థాలను కుళ్ళి పోయిన వాటిని అమ్ముతున్నారు అని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనెను వాడుతూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారు అన్నారు.చికెన్,మటన్ సెంటర్లలో మిగిలిన వాటిని తక్కువ ధరకు బిర్యాని సెంటర్లకు పంపించడం వాటిని వండి ప్రజలకు పెడుతున్నారు అన్నారు.నగరంలోని ప్రజల ప్రాణలతో చెలగాటమాడుతున్న బిర్యాని ఫాస్ట్ ఫుడ్ స్వీట్ హౌస్ బేకరీ లపై తనిఖీలు నిర్వహించి,చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

తమ భూములకు పట్టాలివ్వాలని తహశీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్లో బుధవారం పౌర హక్కుల దినోత్సవం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మెరుగుపరచాలని కాలనీవాసులు గ్రామ సభలో సర్పంచ్, అధికారులను కోరారు. ఏళ్లకాలంగా తమ ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు అందించేలా కషి చేయాలని తాసిల్దార్ రాజకుమార్ను లబ్దిదారులు కోరారు. ప్రభుత్వాల తరపునఅందించే పథకాలను కాలనీలో నిరుపేదలకు కేటాయించాల న్నారు. పౌర హక్కుల దినోత్సవ గ్రామసభకు తాసిల్దార్ రాజకుమార్, సర్పంచ్ యమునా రంజిత్ రెడ్డి, కార్యదర్శి సదానందం, ఏపీఎం శ్రీనివాస్, ఆర్ఐ నరేందర్, ఎంపీఓ మినహా మిగతా శాఖల అధికారులు గైరాజరయ్యారు. అంబేద్కర్ సంఘం నాయకులు యాదగిరి, వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు ప్రభాకర్, దిలీప్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వయో వృద్ధులకు ట్రిబ్యునల్ బెంచ్ వరం

సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితారెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వయో వృద్ధులకు ట్రిబ్యునల్ బెంచ్ ఒకవరంఅని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్‌మెంబర్ డాక్టర్ అనితారెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని లార్డ్ వృద్ధాశ్రమంలోని వద్దులకి సీని యర్ సిటిజన్స్‌చట్టాలు,ట్రిబ్యునల్‌బెంచ్‌పై, సీనియర్ సిటిజన్స్ ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ ట్రిబ్యునల్ బెంచ్ వద్దులకు ఎంతో ఉపయోగ ఎడుతుందన్నారు. వివిధ వృద్ధాశ్రమాల్లో ఉన్న వారు తమకు ఎవరులేరని, ఒంటరి వారిమనే దిగులు చెందవద్దని, వద్దులకు చేయూతనివ్వడానికి అందరం ఉన్నామన్నారు. నేటికాలంలో వృయోవృద్ధులను వేధించడం, నిర్లక్ష్యం చేయడం అనేది ఎక్కువగా జరుగుతుందని ఈ విషయం బయట ప్రపంచానికి చెప్ప లేని సమస్యగా రూపుదాల్చిం దని ఆవేదన వ్యక్తం చేశారు. వయోవద్ధుల పట్ల సా నుభూతితో కాకుండా సహానుభూతితో సేవలందించాలని కోరారు. వేధింపులకు గురైన వయోవద్ధులు తగు సలహాపునరావాసం నిమిత్తం 14567 టోల్ ఫ్రీనంబర్లలో సంప్రదించాలని కోరారు. వృద్ధులు తమఓటు హక్కుని వినియోగించు కోవాలని, పోలింగ్‌బూత్ దగ్గరకు రాలేని వారు దరఖాస్తు చేసుకుంటే వారి దగ్గర కు అధికారులు వచ్చి వేయించే వెసులుబాటు ఈసారి ప్రభుత్వం కల్పించిందని దాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్‌వృద్ధ ఆశ్రయం నిర్వహకులు నరేష్ గౌడ్, అజయ్, వద్దులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి బొనాల్లో ఎమ్మెల్యే నన్నపునేని



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అమ్మవారి పోచమ్మ బోనాల్లో ఎమ్మెల్యే నరేందర్ బుధవారం పాల్గొన్నారు. లెనిన్‌నగర్ పోచమ్మ తల్లి దేవాలయ ప్రతిష్టాయాగ మహోత్సవం బోనాల పండుగకు ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లెనిన్ నగర్ నియోజకవర్గ ప్రజలు పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరు సల్లంగా బతకాలి అని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. లెనిన్ నగర్ ప్రజలకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని రోడ్లు మోరీలు,పట్టాలు ఇంటి నంబర్ అన్ని విధాలుగా అండగా ఉన్నామన్నారు. పోచమ్మ తల్లి దేవాలయాలనికి నా వంతుగా 50వేల రూపాయలు అందించడం జరిగిందని ఆ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఇంత గొప్పగా అభివృద్ధి చేసిన తనని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం శంభునిపేటలో పోచమ్మ బోనాల సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే నరేందర్ శాలివాహనులు చేయించిన ముక్కు పుడక ఎమ్మెల్యే నరేందర్ చేతుల మీదుగా పోచమ్మ తల్లికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని,ఆ అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని ఆ తల్లిని కోరుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ స్వామి గౌడ్,భోగి సువర్ణ సురేష్,బిఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్, భోగి సువర్ణ సురేష్ నాయకులు చింతాకుల సునీల్,ఆలయ కమిటీ సభ్యులు కమలాకర్, యాదగిరి, విద్యాసాగర్, ఎండి.ఉల్ఫాత్, భిక్షపతి, రాజారాం, సంపత్, కొమురయ్య, మల్లికార్జున్, ఎల్లయ్య, సారంగం, ఫిరోజ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

సెప్టెంబర్ 1,2 తేదీల్లో నర్సంపేట పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, సహాయ సహకారాలు అందించి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య కోరారు. బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఏళ్ల గడిచిన కూడా ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు. వరంగల్ జిల్లా లో వేలాది మంది పేదలు అనేక సంవత్సరాలుగా ఇంటి స్థలాలు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనాన్ని కొనసాగిస్తు అద్దెలు కట్ట లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, పది సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించని పరిస్థితి ఉందని అన్నారు, వరంగల్ జిల్లా లో డబుల్ బెడ్రూం ఇండ్లు కడతామని శంకుస్థాపనలు చేసి ఆప్రాంతంలో తట్టెడు మట్టి కూడా తీసిన పరిస్థితి లేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అనేకమంది పేదలు ఇంటి స్థలాలు ఉన్నప్పటికీ వారికి కట్టుకునే స్తోమత లేక ఇల్లు నిర్మించుకోకుండా పూరి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు. తొలుత ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షలు ఇస్తామని చెప్పి , అసెంబ్లీలో రూ.3లక్షలు ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికి కూడా మూడు రూపాయల కూడా ఇవ్వలేదని విమర్శించారు. రూ.3లక్షలు ఇస్తామన్న ఆలోచనను కనీసం రూ.5లక్షలు ఇచ్చే విధంగా చేయాలని అన్నారు, వరంగల్ జిల్లా వ్యాప్తంగా పేదలు అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు అయినటువంటి పరిస్థితి ఉందని అనేకసార్లు అధికారులకు చెప్పినా కూడా పట్టించుకునేటువంటి పరిస్థితిలేదని ఇప్పటికైనా పేదలు వేసుకున్నటు వంటి గుడిసెలకు కనీస సౌకర్యాలు కల్పించి పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టి ఇవ్వాలని అన్నారు, ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి వాగ్దానా లను అమలు చేయాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ (ఎం)పట్టణ కమిటీ సభ్యులు గడ్డ మీది బాలకష్ణ, ఇప్ప సతీష్, హన్మకొండ సంజీవ, తోటకూరి రాజేష్, ఐటీపాముల వెంకన్న, జార్జ్ విక్టర్,వీరన్న, బాబు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా గొర్రెల పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యాదవులకు గొర్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మండలం లోని ఏనుగల్లు గ్రామంలో పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి గొర్ల యూనిట్లు ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా ఏనుగల్లు గ్రామానికి మొత్తం 86 యూనిట్లు రావడం జరిగిందని స్థానిక సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి నర సింగం తెలిపారు.గ్రామం లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మొదటి విడతగా 43 యూనిట్లు యాదవులకు ఇవ్వడం జరిగిందని,బుధవారం రెండో విడత 9 మంది యాదవులకు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. మిగతా రైతులకు 15 రోజులలో అందరికీ గొర్రెల పంపిణీ జరుగుతుందని తెలిపారు.అలాగే గొర్లు పొందిన లబ్ధిదారులు వాటిని అభివృద్ధి చేసి ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోల మల్లయ్య, డాక్టర్ రాజేష్, లబ్ధిదారులు శీలం శివలింగం, జక్కుల మల్లేష్, జక్కుల కొమ్మాలు, జంగా కరుణాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కేంద్రంలో నడికూడ గ్రామానికి 6 యూనిట్ల గొర్రెలను గ్రామ సర్పంచ్ ఊర రవీందర్‌రావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులు మొగ్రి ఐలయ్య, మొగ్రి నాగరాజు, మొగ్రి కుమారస్వామి, మొగ్రి ఓదెలు, మొగ్రి కుమారస్వామి, మొగ్రి నాగరాజు లు సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే చల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ బాల కృష్ణ, అప్పం కుమార్, అప్పం తిరుపతి, ఒజ్జెల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో డయల్ 100కు కాల్ చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు ఆపద సమయంలో డయల్ 100కు కాల్ చేసి రక్షణ పొందాలని ఎస్సై డి.దేవేందర్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఎస్సై దేవేందర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులకు డయల్ 100, షీ టీమ్స్, సైబర్ క్రైమ్స్ 1930, ఐటీ కేసెస్, సీసీ కెమెరాస్, ట్రాఫిక్ వాయులేషన్స్, సూసైడల్ డెత్‌పలు అంశాలపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ వేగవంతంగా జరుగుతుందన్నారు. దొంగతనాలు, హత్యలు జరిగినప్పుడు సీసీ ఫుటేజీల ద్వారా నేరస్తులను తొందరగాపట్టుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ మామిడి పృథ్వీ, ఉపాధ్యాయ బందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగానికి ప్రతీక రక్షాబంధన్

ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

అన్నా చెల్లెలు అనురాగానికి ప్రతీక రక్షా బందన్ అని ఏకశిల విద్యా సంస్థల చైర్మెన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని పెంబర్తి ఏకశిల ఈ టెక్నో స్కూల్‌లో బుధవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంగా ఇస్రోతయారు చేసిన రాకెట్ ప్రతిమతో అతిపెద్ద రాఖీని తయారు చేశారు. విద్యార్థులంతా ముందస్తు రాఖీలు కట్టుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు రక్షా బంధన్ ప్రతీక అని ఇటువంటి కార్యక్రమాలు పాఠశాలలో జరప డం ద్వారా విద్యార్థుల మధ్య సుహద్భావంతో కూడిన స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందని తెలిపారు. విద్యార్థులం దరూ స్వార్థం అసూయ వంటి చెడులక్షణాలు వదిలిపెట్టి మిత్రభావంతో, నిస్వార్థంగా, నిజాయితీగా ఒకరికొకరు తోడ్పడుతూ కలిసి ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్ గౌరు సువిజారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ స్వర్ణరాజ్, అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జి రాంప్రసాద్, నవీన్, జోసఫ్, సునీత, కీర్తన, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి సహకారంతోనే గ్రామం అభివృద్ధి



నవతెలంగాణ-రాయపర్తి

గ్రామం చుట్టూ పచ్చని పొలాలు... నిత్యం పాడిపశువులు, పలుగు పార, పంట పైరుతోనే సావాసం చేసే రైతన్నలు.. భూతల్లిని నమ్ముకుని బతుకు బండిని లాగేస్తున్న మనుషులు ఉండే మహబూబ్ నగర్ గ్రామం మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. గతంలో రాయపర్తి గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే గ్రామం 1985 సంవత్సరంలో గ్రామ పంచాయతీగా గుర్తింపు పొందింది. సంవత్సరాలు గడుస్తున్నా గ్రామాభివృద్ధిఅంతంత మాత్రంగానే ఉండేది. గ్రామ అభివృద్ధి రూపురేఖలు మచ్చుకైనా కనిపించేవి కాదు... 2019 సాధారణ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు రావడంతో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామ పురోగతిని దృష్టిలో పెట్టుకొని విద్యావంతులైన గాదె హేమలత రవీందర్‌రెడ్డికి అవకాశం ఇవ్వడంతో ఆయన ఆశీస్సులతో సర్పంచ్‌గా విజయం పొందిన తర్వాత గ్రామ సమగ్రాభివృద్ధి కోసం పాటుపడుతూ రాష్ట్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసి గ్రామాన్ని ఓడీఆఫ్ ప్లస్ గామార్చి ఇతర గ్రామాలకు మార్గదర్శక నిలిచారు. వారి అనుభవాలను 'నవతెలంగాణ'తో ఈ విధంగా పంచుకున్నారు.

నవతెలంగాణ : గ్రామ జనాభా ఎంత ? ఓట్లు ఎన్ని ?

సర్పంచ్ : మహబూబ్ నగర్ గ్రామంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 980 మంది ఉండగా.. సుమారు 750 ఓట్లు ఉన్నాయి. ప్రస్తుతం జరుగున్న చేర్పుల ఓట్లతో ఓట్ల సంఖ్య పెరగనుంది.

నవతెలంగాణ : గతంలో గ్రామ స్థితిగతులు ఏంటి ?

సర్పంచ్ : గ్రామ పాలనకు కేంద్ర బిందువైన గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండేది. గ్రామం నుండి గణేష్ కుంటకు రోడ్డు మార్గం లేకుండే, మండల కేంద్రానికి వెళ్లే దారి బీటీ రోడ్డు అయినప్పటికీ గుంతల మయంగా ఉండేది, గ్రామంలో అంతర్గత రోడ్ల పరిస్థితి దయనీయ పరిస్థితుల్లో ఉండేది.

నవతెలంగాణ : వర్తమాన కాలంలో జరిగిన మార్పులు ఏంటివి ?

సర్పంచ్ : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో రూ.70 లక్షల రూపాయలతో అంతర్గత సీసీరోడ్లు నిర్మించాము. రూ.2.40 కోట్లతో గణేష్ కుంట తండాకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేశాము, 25 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుకున్నాము,



మంత్రి ఐదు లక్షల ఆర్థిక సాయం చేయగా గ్రామస్తుల సహకారంతో గ్రామంలో గ్రామ దేవతలను ఏర్పాటు చేసుకుంటున్నాము.. మరికొంత అభివద్ధి పనులు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాము.

నవతెలంగాణ : ప్రభుత్వ పథకాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకున్నారు ?

సర్పంచ్ : రెండు లక్షల 90 వేల రూపాయలతో 10 గుంటల భూమిని కొనుగోలు చేసి గ్రామానికి కావాల్సిన స్మశాన వాటిక, గ్రామ పారిశుద్ధ్యని పరిరక్షించడానికి డంపింగ్ యార్డ్ నిర్మించాం. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పల్లె ప్రకతి వనం, యువత కోసం క్రీడా ప్రాంగణం, గ్రామంలో చెట్లను పెంచడానికి నర్సరీని ఏర్పాటు చేశాం, ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేశాము. ప్రభుత్వ అందజేసిన ప్రతి ఒక్క సహకారాన్ని సద్వినియోగం చేసుకున్నాము

నవతెలంగాణ : మీరు అనుకున్న దాంట్లో మిగిలిపోయిన పనులు ఏమైనా ఉన్నాయా ?

సర్పంచ్ : మా గ్రామంలో ప్రభుత్వ స్థలాలు లేకపోవడం కొంత ఇబ్బందికరంగానే ఉంది. పల్లె ఆసుపత్రి భవనం, మహిళా సంఘం భవనం, గ్రంథాలయ భవనం ఏర్పాటు చేయాలని ఉంది. ఏర్పాటు చేయడానికి మంత్రి సహకారం ఉన్నప్పటికీ గ్రామంలో ప్రభుత్వ స్థలాలు లేవు.. కొనుగోలు చేయాలంటే ఎవరు భూమిని విక్రయించే పరిస్థితి కనిపించడం లేదు. గ్రామస్తులు సహకరిస్తే భవనాలు నిర్మిస్తా..

నవతెలంగాణ : మంత్రి ఎర్రబెల్లి సహకారం ఎలా ఉంది ?

సర్పంచ్ : మంత్రి సహకారంతోనే గ్రామంలో అభివద్ధి పనులు చేపట్టాము. గ్రామానికి సంబంధించిన నిధులు మంజూరు చేయడంలో మంత్రిని మించిన దయగల పాలకుడు ఎవరు ఉండరు. ప్రజల అవసరాల కోసం అడిగిన ప్రతి పనిని క్షణాల్లో అమలు చేస్తారు. అందుకనే ఆయనను ప్రజల మనిషి అంటారు కాబోలు..

నవతెలంగాణ : మీరు ఇంకేమైనా చెప్పదలుచుకున్నారా ?

సర్పంచ్ : మహిళ సాధికారత చర్చలో పాల్గొని సుప్రీం కోర్టు జడ్జి హిమ కోహ్లీ ఆధ్వర్యంలో సన్మానం పొందాను. గ్రామం ఓడిఎఫ్ ప్లేస్ మారిన తరువాత రాష్ట్ర ఉన్నతాధికారుల ఆహ్వానం మేరకు హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర జిల్లాలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్నాను.. ఇప్పటివరకు గ్రామస్తులు ఇచ్చిన సహకారం మరువలేనిది. వారు ప్రతి పనికి సహకరించి గ్రామ అభివద్ధిలో పాలుపంచుకున్నారు. వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్ లక్కం సురేష్, ఎంపీటీసీ రజిత వీరస్వామి సైతం గ్రామ అభివద్ధికి పాటుపడ్డారు. ఇకపై కూడా గ్రామస్తులము ఏకతాటిపై నిలిచి ఆదర్శ గ్రామంగా ఏర్పాటు చేసుకుంటామని స్పష్టం చేశారు.



యువత ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలి

మంథని ఆర్డీఓ హనుమాన్‌నాయక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెల్లో 18 సంవత్సరాలు దాటిన యువత ఓటర్ల నమోదుపై బీఎల్‌ఓలు, రెవెన్యూశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మంథని రెవెన్యూ అధికారి హనుమాన్ నాయక్ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడారు మండలంలోని 22 పోలింగ్ స్టేషన్ల బూత్ లెవల్ అధికారులు పోలింగ్ స్టేషన్లలో ఓటర్ల జాబితాను ప్రచురించాలని సూచించారు. 1.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 26,27 తేదీలు, సెప్టెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ యువ ఓటరోత్సవం కార్యక్రమం 22 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ తేదీల్లో అన్ని కేంద్రాల్లోని బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటూ నూతన ఓటర్లను నమోదు, సవరణ కార్యక్రమాలు నిర్వహిండం జరుగుతుందన్నారు. మండలం లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఇప్పటికి మొత్తం 20,425 ఓటర్లు ఉండగా ఇందులో స్త్రీలు 10,252, పురుషులు 10,173 ఉన్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ సరితా, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.



సత్తా చాటిన మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు

అధ్యాపకుల అభినందన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా ఫూలే పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 26, 27వ తేదీలలో నర్సంపేటలోని మహేశ్వరం శివాని పబ్లిక్ పాఠశాలలో నాలుగవ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టార్గెట్ బాల్ ఛాంపియన్షిప్ 2023 క్రీడా పోటీలలో భూపాలపల్లి జిల్లా జట్టు తరపున మహాత్మ జ్యోతిబాపూలే బాలురు పాల్గొన్నారు. కాగా బుధవారం రేగొండ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షీలా రమణి, ఏటీపీ శ్రీమతి అరుణ జ్యోతి, ఉపాధ్యాయ బందం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు ఎం విజయ్‌ని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో క్రీడా పటిమను చాటి ఉత్తమ విజయాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నేషనల్ అవార్డుకు ఎంపికైన నాగరాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం గ్రామానికి సభావాట్ నాగరాజు నాయక్ నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ వంగ కుమారస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు కమిటీ నేషనల్ చైర్మన్, (బీఎస్‌ఏ) భారతీయ సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకష్ణ హైదరాబాద్ లో అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఏటా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సాహిత్యాన్ని తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ కారులకు, సంఘసేవకులకు, రచయితులకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫ రెన్స్ సందర్భంగా బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డును సభావట్ నాగరాజు నాయక్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఆలిండియా లోని 27 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది డెలిగేట్స్ ఈకాన్ఫరెన్స్కు హాజరవుతారని చెప్పారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పర్వదిన సంబరాలు

ఎమ్మెల్యే దనసరి సీతక్క శుభాకాంక్షలు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో రాఖీ పర్వదినం సందర్భంగా గోవిందరావుపేట మండల నాయకులకు ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క బుధవారం రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, టీసీ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి రావి నాగార్జున, యూత్ నాయకులు కోరం రామ్మోహన్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి చెన్న లక్ష్మణ్, విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలి

డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ - ములుగు



16 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ములుగు డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్యకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో 15 నుండి 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని వేతనాలు పెంచాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దీంతో ఏఎన్ఎంల అభిప్రాయం మేరకు 2023 జూలై 31న రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చి 2023 ఆగస్టు 15 జెండా ఆవిష్కరణ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లిన ఏఎన్ఎంల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకొని ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరిస్తే అందరూ యధావిధిగా విధులకు హాజరవుతామని తెలిపారు. పి మంజుల, వై జమునారాణి,కౌసల్య, లలిత, తిరుమల, నరసమ్మ, ఉషా,కల్పన, నాగరాణి, సీతమ్మ, శ్రీలత, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

గురువారం సాయంత్రం వరకు విధుల్లో చేరాలి

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-ములుగు



రెండవ ఏఎన్ఎంలు గురువారం సాయంత్రం వరకు విధుల్లో చేరాలని షోకాజ్ నోటీస్‌లను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్, ఆరోగ్య బృందంతో జిల్లాలో ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్న శిబిరాలను బుధవారం సందర్శించారు. సెకండ్ ఏఎన్ఎంలు సమ్మె విరమించి వెంటనే విధులు నిర్వర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను వివరించారు. జిల్లాలో కూడా సెకండ్ ఏఎన్ఎంలు ఈనెల 16 న నుండి సమ్మె చేస్తున్న విషయం విధితమేనని, కానీ, ప్రజలకు అందించాల్సిన సేవలు విపత్కర పరిస్థితుల్లో పడ్డాయనీ, విధుల్లో చేరాలన్నారు. మీ డిమాండ్లు అన్నింటికీ రెగ్యులర్ తప్ప ప్రభుత్వం సానుకూలంగా ఉందని గ్రహించాలన్నారు. సర్వీస్ వెయిటేజ్ మార్కులు 30గా ప్రకటించడం జరిగిందని, వయస్సును కూడా 49 సంవత్సరాలకు, ప్రత్యేక కేటగిరీకి 53 సంవత్సరాల వరకు పొడిగించడం జరిగిందన్నారు. రెగ్యులర్ నియామకం కోసం ప్రకటించిన 15వందల ఏఎన్ఎం పోస్టులకు అదనంగా 400 కలపడం జరిగిందన్నారు. రాత పరీక్ష కూడా మీరు కోరినట్లుగానే తెలుగులో నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమ్మె విరమించుకుంటే ప్రభుత్వం హై లెవెల్ లో కమిటీలు వేసి మీ సమస్యల పైన ముఖ్యంగా రెగ్యులరైజేషన్ తప్ప పైవన్నీ విషయాల పై, ఏఎన్ఎంల పైన పడుతున్న అదనం భారం గురించి సెలవులు గురించి వేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రజల పక్షాన ఆలోచించి ప్రజల్లో అసంతృప్తి పెరగకముందే విధుల్లో చేరి వైద్య ఆరోగ్య శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమ్మె చేస్తున్న వారు గురువారం సాయంత్రం లోగా విధుల్లో చేరాలని షోకాజ్ నోటీస్‌లు ఇచ్చారు. విధుల్లో చేరని వారిపై ప్రభుత్వం ద్వారా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం కన్నాయిగూడెం మండలం అత్యంత వెనుకబడిన మండలంలో మండల స్థాయి అధికారులందరితో నీతి ఆయోగ్‌లో భాగంగా మండలంలో నిధుల కేటాయింపు ప్రతిపాదనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామం ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందరికీ అందేలా జిల్లా సంక్షేమ శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. వివిధ శాఖలకు చెందిన అన్ని రంగాలలో అభివద్ధి చెందేలా ఆయా శాఖల సిబ్బంది వినూత్నంగా పనిచేయాలని సూచించారు. ప్రణాళికలను సమర్పించాలని అన్నారు. తద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయొచ్చన్నారు. మహిళల్లో, బాలికలలో రక్తహీనత లేకుండా, యువత ఈ ఏదైన వృత్తి రంగాలలో శిక్షణ పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక మోడల్ అంగన్వాడి సెంటర్ వృత్తి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం స్వీప్ కార్యక్రమంలలో భాగంగా



ముప్పనపల్లి గ్రామంలోని పీఎస్ 28ను సందర్శించి ఓటర్ నమోదు జాబితా వివరాలను అడిగి తెలుసుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు. స్వీప్ నోడల్ అధికారి ఈపి ప్రేమలత, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తహసిల్దార్ సలీం, ఎంపీడీవో పని చంద్ర, ఆర్ గణేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అభినవ్ ఎంఈఓ రాజేష్ ఎంపీపీ సమ్మక్క ఎంపీఓ రామకష్ణ పాల్గొన్నారు.

బ్యాంకర్లు రుణ లక్ష్యాలను చేరుకోవాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాల కు సంబంధించిన ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకర్లు నిర్దేశిత కాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి తన ఛాంబర్‌లో ఎల్డిఎం టి రాజ్ కుమార్ తో కలిసి బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. పంట, విద్య, ప్రాధాన్యత రంగాలు ఎస్సీ, ఎస్టీ రుణాలు, ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన (పిఎం-అజయ్) మొదలగు పథకాలకు సంబంధించి బ్యాంక్‌లా వారీగా సమీక్షించారు. ప్రతి బ్యాంక్ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను క్షేత్ర స్థాయిలో చేరుకోవాలన్నారు. ఫైనాన్సియల్ లీటరసి ప్రోగ్రాం ను ప్రతీ బ్యాంక్ వారు క్యాలెండర్ ప్రకారం ప్రణాళిక చేయాలన్నారు. లబ్ధిదారుల లోన్ డాక్యుమెంటేషన్ గ్రౌండింగ్ చేయలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పిఎం - అజయ్ ప్రోగ్రాం క్రింద అదనపు ఉపాధి అవకాశాలను సష్టించడం ద్వారా ఎస్సీ వర్గాల పేదరికాన్ని తగ్గించడానికి ఆర్థిక సహాయ పథకాన్ని అమలు చేస్తుందని, సామాజికంగా, ఆర్థికంగా ప్రధాన స్రవంతిలో చేరడానికి ఎస్సీ అర్హులైన లబ్ధిదారుల అభ్యున్నతి చేకూరుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్,ఎస్బిఐ మేనేజర్ జనార్ధన్, ఇతర బ్యాంక్ ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి : కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ -మహాముత్తారం



కస్తూర్బా గాంధీ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం మహాముత్తారం మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సందర్శించారు. పాఠశాలలో తాగునీరు, టాయిలెట్, మరియు ఫ్లోరింగ్ పనులకు గాను 5 లక్షల రూపాయలు మంజూరు చేసినందున పనుల పురోగతిని పరిశీలించారు అనంతరం పాఠశాల లోని కాంపౌండ్‌లో పిచ్చిమొక్కలు తొలిగించి పిల్లలు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందుకు గాను జిల్లా పంచాయితీ అధికారికి ఎంపీడీఓలను ఆదేశించారు పాఠశాల ప్రాంగణంలో ఉన్న శిథిల బావిని పూడ్చివేయలని అన్నారు. దసరా పండుగ కి పిల్లలు వెళ్లి వచ్చే సరికల్లా పాఠశాలలో కరెంటు, తాగునీరు, ఫ్లోరింగ్, క్రీడా ప్రాంగణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి కిషన్ రావు, పాఠశాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి జైలు శిక్ష

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్


బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలు, రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ భూపాలపల్లి స్పెషల్ ఫోక్సో జడ్జ్ పి నారాయణ బాబు మంగళవారం తీర్పు వెల్లడించారు. టేకుమట్ల మండలంలోని ఓ గ్రామంలో జనవరి 1 తేదీ 2019 లో 17 ఏళ్ల బాలిక ను పెద్దపల్లి జిల్లాకు చెందిన ఒక యువకుడు కిడ్నాప్ చేయగా తల్లిదండ్రులు టేకుమట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై నర్సింగ్ కేసు నమోదు చేశారు.తర్వాత ఎస్సై రమణారెడ్డి విచారణ జరిపి కోర్టులో చార్జీ దాఖలు చేశారు. భూపాలపల్లి జిల్లా స్పెషల్ న్యాయమూర్తి పి నారాయణ బాబు ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఈ కేసులో సమర్థవంతమైన వాదనలు వినిపించిన పిపి శివరాజు, కోర్టులో విచారణ సక్రమంగా జరగడానికి సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరిచే విషయంలో పాటు సాక్షులను సరిగా బ్రీఫ్ చేసి సాక్ష్యం చెప్పేలా చేసిన చిట్యాల సిఐ వేణుచందర్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, సాక్షులను కోర్టులో హాజరు పరిచిన కోర్టు కానిస్టేబుల్ జ్యోతిని జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అభినందించారు.

విద్యార్థుల్లో అభ్యసన ఫలితాల సాధనకు ఉన్నతి కార్యక్రమం

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ

నవతెలంగాణ-ములుగు

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలతో పాటు అభ్యసన ఫలితాల సాధనకు ఉన్నతి కార్యక్రమం ప్రారంభమైందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ అన్నారు.రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా లోని ఉన్నత పాఠశాలల లో పనిచేసే 525 మంది సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు నాలుగు విడతలుగా ఉన్నతి- లక్ష్య అనే శిక్షణా కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం జరుగుతున్న మొదటి విడత శిక్షణా కార్యక్రమంకు జెడ్పీ సిఈఓ ప్రసూన రాణి,గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్,ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం లో 6వ తరగతి నుండి 9 తరగతి విద్యార్థులలో కనీస సామర్థ్యాలతో పాటు అభ్యసన



ఫలితాల సాధనకు ఈ ఉన్నతి కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. 10 వ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలలో గుణాత్మక ఫలితాల సాధనకు లక్ష్య కార్యక్రమం రూపొందించి నట్లు తెలిపారు. గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడిలో మౌలిక సదుపాయాల కల్పనకు మన ఉరు మన బడి ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని చెప్పారు. సైన్స్ కిట్స్, గ్రంధాలయ పుస్తకాలు, డబుల్ డెస్క్ బెంచీ లు,గ్రీన్ చాక్ బోర్డ్స్, అత్యున్నత సాంకేతిక విలువలు కలిగిన డిజిటల్ బోర్డ్‌లను ఏర్పాటు చేసిందని అన్నారు. ఉపాధ్యాయులు తరగతి గది బోధనలో వీటిని వినియోగించాలని కోరారు. ఎంపీపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులను సంపూర్ణ మూర్తి మత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే అని చెప్పారు. జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి మాట్లాడుతూ విద్యార్థులలో తరగతి వారీగా ఆశించిన విద్యా ప్రమణాల సాధనే ఉన్నత లక్ష్యం గా ఈ ఉన్నతి - లక్ష్య అనే కార్యక్రమం ప్రారంభం చేసినట్టు చెప్పారు. శిక్షణలో అవగాహన చేసుకొన్న విషయాలు తరగతి గది లో ఆచరణ లోకి వస్తేనే విద్యా ప్రమాణాలు సాధించగలుగుతామని అనానరు. సర్కారు బడికి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలు వస్తారని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి రిసోర్స్ పర్సన్ లు శ్రీనివాస చారి, హమీద్, రామారావు, రవి రాజేష్, దహమూద్, మాధురి దేవి, అన్ని మండలాల తెలుగు, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం పై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలో మూడు రోజుల నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీ వీ ప్యాట్, సంచార ప్రదర్శన వాహనం ద్వారా మండల వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం, ఓటు సద్వినియోగం , ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అనే అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. తాసిల్దార్ తోట రవీందర్ సూచనల ప్రకారం ఎమ్మారై డేగల సాంబయ్య తన సిబ్బందితో బుధవారం కామారం(పిటి), గంగారం, కాటాపూర్, దామరవాయి దామరవాయి గ్రామాల్లో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులతో కలిసి గ్రామ పెద్దలు గ్రామ ప్రముఖులు యువకులు, మహిళలతో ఓటు హక్కు ప్రాధాన్యత గురించి, వివరించారు. ప్రలోభాలకు లోను కాకుండా సేవ చేసే వ్యక్తులకు ఓటు వినియోగించుకోవాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఐ డేగల సాంబయ్య మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మారుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం గా ప్రకటించినది అని, కుల మత ప్రాంత లింగ జాతి భాష అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ ఓటు హక్కును కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, జూనియర్ అసిస్టెంట్ జనగాం సాంబశివరావు, గ్రామాల పెద్దలు, మహిళలు, పోలీసులు, ఓటర్లు, ప్రజాస్వామ్యవాదులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యారంగ అభివద్ధికి ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి విద్యాశాఖకు వారధిగా నిలుస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ, గత మూడు రోజులుగా భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేస్తున్న వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గండ్ర సత్యనారాయణరావు మద్దతు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులు గండ్ర



సత్యనారాయణరావుకు రాఖీలు కట్టారు. అనంతరం జీఎస్సార్ మీడియాతో మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు అతి తక్కువ వేతనంతో గత 16 ఏళ్లుగా పని చేస్తున్నారని, విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతన స్కేల్ అమలు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రత అర్హత కలిగి ఉన్నారని, వారికి అన్నిరకాల అర్హతలున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేదని వాపోయారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం వీరికి వేతన స్కేలు కూడా అమలు చేయడం లేదని అన్నారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య, ప్రమాద భీమా సౌకర్యాలు కూడా లేవనీ, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు జీఎస్సార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ నాయకులు రజనీకాంత్, రంజిత్, శ్రీనివాస్, సంతోష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి స్థలాల్లో అక్రమ నిర్మాణాన్ని ఆపాలి

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి

నవతెలంగాణ -తాడ్వాయి



పేదల ఇంటి స్థలాల్లో అక్రమ నిర్మాణాన్ని ఆపాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కద్ది రాజేష్ ది చిరంజీవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరట్టం గ్రామంలో కొత్తగా నిర్మించాలనుకుంటున్న గ్రామ పంచాయతీ నిర్మాణానికి సంబంధించి విషయంలో స్థల సేకరణ చేయకుండా అమాయక ఆదివాసుల, పేదల ఇంటి స్థలాలను అక్రమంగా ఆక్రమించి అట్టి స్థలములో నిర్మాణం చేయాలనుకోవడం అవివేకమని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్ అన్నారు. 50 ఏళ్లుగా నివాసముండి ఈ మధ్య కాలంలో ఊరట్టం కాలనిలో బాధితులు ఇల్లు నిర్మించుకున్నారన్న నెపంతో వారి స్థలాన్ని ఆక్రమించడం, అక్కడ గ్రామ పంచాయతీ నిర్మాణం చేయాలనుకోవడం దుశ్చర్య అన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి సర్వే చేసి అక్రమ నిర్మాణాన్ని ఆపి పేదలకు, ఆదివాసులకి న్యాయం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్రా కమ్మిటి సభ్యులు . దుగ్గి చిరంజీవి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కష్ణ మరియు బాధితులు పోలేబోయిన మల్లక్క, చందా సత్యమ్మ, నీలమ్మ, బుచ్చక్క, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

బీఆర్ఎస్ రాష్ట నాయకులు చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కషి చేస్తానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు నారాయణరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగులకు సైతం ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు.కేసీఆర్ మనసున్న మహారాజు అని,పేదల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి తప్పకుండ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తీరుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ 60సంవత్సరాల పాలనలో కరెంట్ కోతలు, నిరుద్యోగాలు, రైతు ఆత్మహత్యలు తెలంగాణ ప్రాంత ప్రజలకు మేలు చేయలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అంగన్వాడీ, వీఆర్ఏ, ఆర్టీసీ కార్మికుల కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులర్ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కరిస్తారని నమ్మకం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..



సంక్షేమ పథకాల పంపిణీలో తెలంగాణ నెంబర్ వన్ : ఎంపీపీ అరుణ రాంబాబు



నవతెలంగాణ-మరిపెడ

సంక్షేమ పథకాల పంపిణీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ శారద రవీందర్‌తో కలిసి మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన బందు శోభకి ఎస్సీ కార్పొరేషన్ (2018-19) నుండి మంజూరైన 35,000 రూపాయల చెక్కును అందచేశారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ధన్ సింగ్, సూపరిండెంట్ శేషయనం, ఎంపీటీసి సభ్యులు రంజిత, సర్పంచ్ బిక్కు, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి



నవతెలంగాణ-మరిపెడ

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ, డోర్నకల్ మండల కేంద్రాలలో పలు హైస్కూళ్ళలో రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ స్కూల్ విద్యార్థుల నుండి కాలేజీ విద్యార్థుల వరకు సోదరీ భావాన్ని పెంపొందించడం కోసం అమ్మాయిల పై జరిగే దాడులకు వ్యతిరేకంగా అందరూ ఈ రాఖీ పండుగ చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ వీరబాబు పిలుపునిచ్చారు. విద్యార్థులతో రాఖీలు కట్టించుకోడం ఆనందంగా ఉందన్నారు. ఈ రాఖీ వేడుక ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపునుండి మూడు రోజులపాటు జరపాలని రాష్ట్ర కమిటీ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ రాఖీ అన్ని విద్యాసంస్థల్లో ప్రైవేటు గవర్నమెంట్ స్కూలు కాలేజీ హాస్టల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎస్ఎఫ్ఐ నాయకులు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4 వరకు ఐలమ్మ విగ్రహం ప్రతిష్ట చేయాలి

రజక వృత్తి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మాదార్



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

వచ్చేనెల 4వ తేదీలోపు పాలకుర్తి చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ట చేయాలని లేదంటే ఐలమ్మ వారసులమైన రజకుల సత్తా చాటుతామని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్ అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలో నత్తనడకన సాగుతున్న ఐలమ్మ విగ్రహానికి ఏర్పాటు చేస్తున్న ప్రాంతాన్ని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తిలో ఐలమ్మ విగ్రహాన్ని పెట్టకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఐలమ్మ పేరు చెప్పుకొని ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని గెలిచాక ఆ సామాజిక వర్గాన్ని పట్టించుకోకుండా బీసీ బంధు పేరు చెప్పి ఏ ఒక్కరికి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారన్నారు. సెప్టెంబర్ 10 ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాదులో ట్యాంక్‌బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేయాలన్నారు. ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తామని హామీ ఇచ్చి నేటికీ ప్రతిష్ఠ చేయకపోవడం వల్ల ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ఐలమ్మ విగ్రహం వెంటనే ప్రతిష్ట చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి యాకయ్య, చిట్యాల యాకయ్య చిట్యాల నాగన్న పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా పోలీస్ కానిస్టేబుల్

15 సార్లు రక్తదానం చేసిన మహేందర్ యాదవ్





నవతెలంగాణ-పాలకుర్తి

ఆపదలో ఉన్న వారికి అండగా ఉండేందుకు ఓ పోలీస్ కానిస్టేబుల్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామానికి చెందిన తొర్రూరు మాజీ సర్పంచ్, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి మల్లమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు చిలువేరు మహేందర్ యాదవ్ వరంగల్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ పార్టీలో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మహేందర్ యాదవ్‌కు ఓ నెగిటివ్ రక్తం ఉండడంతో మహేందర్ యాదవ్ ఆపదలో ఉన్న వారికి 15 సార్లు రక్తాన్ని దానం చేశాడు. బుధవారం హనుమకొండ అమృత చిన్నపిల్లల ఆసుపత్రిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన శిరీష, శ్రీనివాస్ దంపతుల కుమారుడు (3 రోజుల) బాబుకి అత్యవసరంగా ఓ నెగిటివ్ రక్తం అవసరం ఉండగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) ద్వారా ఓ నెగిటివ్ రక్తం కోసం సమాచారం తెలుసుకున్న శ్రీనివాస్ రక్తదాత మహేందర్ యాదవ్‌కు ఫోన్ చేసి ఓ నెగిటివ్ రక్తం అవసరం ఉందని వేడుకోవడంతో స్పందించిన మహేందర్ యాదవ్ రక్తాన్ని దానం చేసి మూడు రోజుల చిన్నారికి ప్రాణం పోశాడు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ తనకు ఓ నెగిటివ్ రక్తం ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఓ నెగిటివ్ రక్తం ఉండటంతో ఆపదలో ఉన్న 15 మందికి 15 సార్లు రక్తాన్ని దానం చేశానని తెలిపారు. 15 సార్లు రక్తదానం చేయగా అందులో ఇద్దరు చిన్నపిల్లలు, పదిమంది గర్భిణీ స్త్రీలు, ఒకరు గుండె ఆపరేషన్, ఇద్దరు ఇతర ఆపరేషన్ చేయించుకున్న వారు ఉన్నారని తెలిపారు. మహేందర్ యాదవ్ 15 సార్లు రక్తాన్ని దానం చేసి ప్రాణాలను కాపాడడంతో పోలీసు ఉన్నతాధికారులతో పాటు తొర్రూరు గ్రామస్తులు అభినందించారు.

మహా ధర్నాను విజయవంతం చేయండి

యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు చిక్కుడు శ్రీనివాస్



నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా,ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను ఉపాధ్యాయులు వ్యతిరేకించాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విద్యా ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్1న హైదరాబాదులో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం పాలకుర్తిలో ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానం పట్ల స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన పిఆర్‌సి కొరకు కమిటీ వేయాలని, 2023 సెప్టెంబర్ 1 నుండి ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో తెచ్చిన ఎన్ఈపి 2020 ని రద్దుచేయాలని, ఇన్కమ్ టాక్స్ పరిధిని 8 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ భాగస్వామ్య సంఘాల బాధ్యులు జిల్లా ఉపాధ్యక్షురాలు టి.హేమలత, వీరమల్ల బాబయ్య, చిదురాల రమేష్, ఇమ్మడి.అశోక్, వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, చిదురాల శ్రీనివాస్, ఎండి షరీఫ్, డి.రాములు, తోట వెంకట్, శాగా నర్సయ్య, గంధసిరి ప్రసాద్, వై.విజయరాణి, ఆర్ సరస్వతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘణపురం

గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుందారంలో పర్యటించారు. గ్రామంలో గ్రామ దేవత గంగాదేవి ఆలయ నిర్మాణానికి గ్రామ యాదవ కులస్థుల కోరిక మేరకు 25,000 రూపాయల ఆర్థిక సహాయం బీఆర్ఎస్ రాష్ట్ర యువ నేత జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి బుధవారం అందజేశారు. గ్రామంలో ఇటీవల శాడ యాదమ్మ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 5000 రూపాయల, గ్రామ పంచాయితీ సిబ్బంది సోమయ్య తల్లి పాలమకుల లక్ష్మమ్మ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు దమెర సోమయ్య తండ్రి చంద్రయ్య గ్రామశాఖ అధ్యక్షులు అగరాజు బావ కొమ్మురాజుల పరుషరాములు, మాజీ వార్డు సభ్యులు పతంగి చంద్రయ్య సతీమణి రామక్క ఇటీవల మరణించగా వారి కు టుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కో కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సీనియర్ నాయకులు అంతగల్ల రామచందర్, వంగ నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు లోకుంట్ల ఆగరాజు,బోయిని యాకన్న,పాక్స్ డైరెక్టర్‌లు పాలమాకుల నర్సయ్య, తానం జయ ప్రతప్ రెడ్డి, గోపలదాసు ఉపేందర్, గుగ్గీల నాగరాజు, కాటం కుమారస్వామి, గవ్వల మల్లేష్, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపాల ఆంజనేయులు, జెగ్గం ఆనంద్, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, కోతి రాజు, కొత్తకొండ గంగాధర్, మంద పరుషారాములు, ఆశిష్ బబ్లూ, బత్తుల గట్టయ్య, చింత వెంకటేష్ పాల్గొన్నారు.



అయోధ్య, భద్రాద్రి తరహాలో వల్మీడీ అభివృద్ధి

సీఎం పర్యటనకు సర్వం సిద్ధం - సెప్టెంబర్ 3 వరకు ఏర్పాట్లను పూర్తి చేయాలి - ఉన్నత స్థాయి అధికారుల సమీక్షలో మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పాలకుర్తి

అయోధ్య, భద్రాద్రి తరహాలో వల్మీడికి గొప్ప చరిత్ర ఉందని, వల్మీడి చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పేందుకు అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 4 వరకు వల్మీడిలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 4న ఆలయ ప్రారంభానికి సీఎం కేసీఆర్ హాజరు కావడంతో సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు బుధవారం మండలంలోని వల్మీడిలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌లతో కలిసి ఉన్నత స్థాయి అధికారులతో మంత్రి ఎర్రబెల్లి సమీక్ష, సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆలయ ప్రారంభానికి వేలాది భక్తులు హాజరవుతున్నారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీటి సౌకర్యంతో పాటు అన్నదాన కార్యక్రమాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 4న సీఎం కేసీఆర్ ఒంటిగంటకు రామాలయాన్ని ప్రారంభిస్తారని, 25 కోట్లతో నిర్మించబడే హరిత హెూటల్‌కు శంకుస్థాపన చేస్తారని, టూరిజం ప్యాకేజీలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని, మిషన్ భగీరథ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖకు, ఉన్నతాధికారులను ఆదేశించారు. 75 కోట్లతో సీతారామచంద్రస్వామి ఆలయాన్ని టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేశామని తెలిపారు. రామాలయ ప్రారంభానికి సీఎం కేసీఆర్‌తో పాటు చిన్న జీయర్ స్వామి, మంత్రులు హరీష్ రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా మంత్రి ఎర్రబెల్లి మొక్కలు నాటారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చి కోలాట బృందాలతో, డప్పు కళాకారులు స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికీ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ-గార్ల

సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందుతున్నాయని ఇల్లెందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు. స్థానిక రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సిఎంఆర్ఎఫ్, బీసీ రుణాల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే హరిప్రియా చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ అధ్యక్షతన జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షమ పథకాలను ప్రవేశపెడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనడిపిస్తున్నారన్నారు. ఇల్లెందుకు చిరకాల సమస్యగా ఉన్న ఇల్లందు బస్సు డిపోను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో సాధించుకున్నామన్నారు. పల్లె నిద్రలో భాగంగా ప్రతి గ్రామాలలో ప్రతిగడపకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నానని వాటి సమస్యలు పరిష్కరించేందుకు సిసి రోడ్లు, గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేసి నిర్మాణం చేయడం జరిగిందని, మరికొన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో నిర్మిస్తామని స్పష్టం చేశారు. రాంపురం చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేసి నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికలలో మళ్ళీ బీఆర్ఎస్ నుండి టికెట్ ఇవ్వడం జరిగిందని నియోజకవర్గ ప్రజలు సీఎం కేసీఆర్‌ను,ఎమ్మెల్యేగా తనను మళ్ళీ గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సర్పంచ్‌లు బి.మోతీలాల్, ఎస్.జ్యోతి, బి.భారతీ, వి.జానకీ రాణి, బి.బుజ్జీ, బి. రాంబాయి,యం.జ్యోతి,జి.రుక్మిణి, తారాబాయి, బి.ఉష, బి.శ్రీను,ఆర్.శంకర్, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, అధికారులు స్వాతి బిందు, రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జి.లక్ష్మణ్ నాయక్,ఎల్.ఉమేష్, పి.రాధాకృష్ణ, బి.శ్రీను తదితరులు ఉన్నారు.



కమ్మ సంఘం ప్రకటన కొంత మంది


వ్యక్తిగత అభిప్రాయం

కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు సురేష్

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట-గంధంపల్లి కమ్మ సంఘం ప్రకటన కొంత మంది వ్యక్తిగత అభిప్రాయమేనని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు, సత్తుపల్లి ఎన్నికల కో-ఆర్డినేటర్ వడ్లమూడి సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట గంధంపల్లి కమ్మ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వడ్లమూడి సురేష్ మాట్లాడుతూ తుమ్మల వెంటే మా కమ్మ సంఘం ప్రయాణం అని పత్రికా ప్రకటన విడుదల చేయడం అనేది అది కేవలం ఒకరు ఇద్దరి వ్యక్తిగత అభిప్రాయం తప్ప కమ్మ సంఘానికి సంబంధం లేదని ఆయన తప్పు పట్టారు. మండలంలోని కొత్తపేట - గంధంపల్లి కమ్మ సంఘం పేరుతో కొంతమంది తుమ్మల అనుచరులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం సంఘాన్ని అబాసూపాలు చేయడం సిగ్గుచేటని, మాజీ కేంద్ర మంత్రి రేణుక చౌదరి వెంటే కమ్మ సంఘం ఉంటుందని, ఆమె కమ్మ సంఘం అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, కొంత మంది మోసపు మాటలకు కమ్మ సోదరులు మోసపోవద్దని సంఘం సభ్యులు భవిష్యత్తులో ఇలాంటి చర్యలు మానుకొని సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో కొత్తపేట-గంధంపల్లి కమ్మ సంఘం నాయకులు, టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెంట్యాలా శ్రీనివాస్‌రావు, గోగినేని సీతారామయ్య టీడీపీ మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు,కడియాల వెంకట్రామ్మయ్య, బండి రామయ్య,రావూరి రామచంద్రయ్య పాల్గొన్నారు.

లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి



నవతెలంగాణ-గార్ల

పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేసే విషయంలో పార్టీలకతీతంగా అర్హులైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం), న్యూ డెమోక్రసీ పార్టీల మండల కార్యదర్శులు కందునూరి శ్రీనివాస్, జి.సక్రులు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాను కోరారు. ఈ మేరకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిగా ఏజన్సీగా ఉన్న మండలంలో పేద దళితులు, వెనుక బడిన వర్గానికి చెందిన బీసీలు ఉన్నత చదువులు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దళితులకు దళిత బంధు, బీసీలకు రుణాలు ఇస్తామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకం క్రింద 3 లక్షల రూపాయలు అందజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని కానీ ఈ పథకాల ఎంపికలో అధికార పార్టీ జోక్యాన్ని తగ్గించి అధికారుల జోక్యాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. లబ్దిదారులను గ్రామ సభలను నిర్వహించి లబ్దిదారుల సమక్షంలో ఎంపిక చేయాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు బి.లోకేశ్వరావు, ఆర్.శ్రీను, కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

బేడ బుడగ జంగాల సంక్షేమానికి కృషి చేస్తా : మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూరు రూరల్

బేడ బుడగ జంగాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి దయాకర్ రావు చొరవతో తొర్రూరులోని అన్నారం రోడ్డులో బేడ బుడగ జంగాలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం నిమిత్తం ఎకరా భూమి, రూ. 1 కోటి కేటాయించారు. దానికి హర్షం వ్యక్తం చేస్తూ హన్మకొండలో మంత్రిని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లు తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపన్నల ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. భూ కేటాయింపు, నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను మంత్రి జంగాల నాయకులకు అందజేశారు. అనంతరం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బేడ బుడగ జంగాల సామాజిక వర్గానికి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యమిస్తున్నట్లు, దళిత బంధు లబ్ధిదారుల ఎంపికలోనూ వారికి సముచిత ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. తొర్రూరు మండలంలో ఎంపీపీ, మూడు కౌన్సిలర్ పదవులు బేడ బుడగ జంగాలకు కేటాయించి వారి రాజకీయ అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. 30 ఏండ్ల కిందటే కేసీఆర్ ఎస్సీల ఉన్నతికి దళిత చైతన్య జ్యోతిని తీసుకొచ్చారని, దాని స్ఫూర్తితోనే దళితబంధుకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పథకం అమలుకు ఇప్పటి వరకు రూ.3,600 కోట్లు వెచ్చించి 35 వేల యూనిట్లను గ్రౌండింగ్ చేశారని చెప్పారు. ఈ ఏడాది బడ్జెట్‌లో పథకానికి రూ.17,700 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అల్లం అర్జున్ రాజ్, అమ్మపురం సర్పంచ్ కడెం యాకయ్య, నాయకులు కిన్నెర పాండు, చార్ల కృష్ణ, గంధం గోపాల్, తూర్పాటి నాగరాజు, పత్తి శ్రీనివాస్, పస్తం సైదులు, లింగమల్లు, కిన్నెర గురవయ్య, చిల్లా వెంకటేశ్వర్లు, సాయి ముఖేష్, శ్రీపాటి ముఖేష్, సిరిపాటి లచ్చన్న, గురువయ్య అల్లం మస్తాన్, తులసి రామ్, మస్తాన్, రేబల్లి కృష్ణమూర్తి, వస్తం శశాంక్, శీను, కళ్యాణి నగేష్,తోట సాగర్, రూబేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన బట్టమేకల రాజు తండ్రి బట్టమేకల వెంకటయ్య మరణించగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మానుయెల్ రాజు, పార్టీ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, మాజీ మండల అధ్యక్షుడు కత్తుల కట్టయ్య, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు నలిమేల ఏలీయా, యూత్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, చేపూరి రాజశేఖర్ పాల్గొన్నారు.

బీసీ బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

ఎమ్మెల్యే హరిప్రియ



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ సర్కారు రాష్ట్ర వ్యాప్తంగా కులవృత్తుల పై ఆధారపడిన వారిని ఆదుకునే దృఢ సంకల్పంతో బీసీ బంధు ద్వారా ఒక లక్ష రూపాయల ఆర్థికసాయం అందిస్తున్న బీసీ బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బీసీ కులవృత్తుల లబ్ధిదారులకు 1లక్ష రూపాయల ఆర్థికసాయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని 50 మంది బీసీ బంధు లబ్దిదారులకు, 41 కళ్యాణ్ లక్ష్మి, 2 మైనారిటీ బంధు చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, తాహసిల్దార్ భగవాన్, ఎంపీడీవో చలపతిరావు, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ కొండ్రెడ్డి సోమిరెడ్డి, జిల్లా ఆత్మ కమిటీ మెంబర్ బానోత్ శ్రీను నాయక్, ఎంపీటీసీలు తిరుమల శైలజ రెడ్డి, చెరుకుపల్లి ఉపేంద్ర, వాజ్జ భద్రయ్య, సర్పంచులు ధనసరి కోటమ్మ, ఇర్పా మమత, తాటి వెంకన్న, వాంకుడోత్ జగన్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు భానోత్ లక్ష్మణ్ నాయక్, మండల ప్రచార కార్యదర్శి, యూత్ ఉపాధ్యక్షులు రేపాకుల వెంకన్న, చాపల వెంకన్న, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న, రైతుబంధు డైరెక్టర్ రాయల్ రాజేష్, నాయకులు తొట్టి కృష్ణ, శరత్ బాబు, గంగావత్ సురేష్, రవి, రాము, వీరబాబు, రామారావు, ఉపేందర్, శ్రీను, రఘుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వల్మిడి ఆలయానికి వెండి విగ్రహాలను అందజేసిన బబ్బురి శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-పాలకుర్తి

జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మీడి గ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చోరువతో నూతనంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని వచ్చేనెల 4న ముఖ్యమంత్రి కేసీఆర్ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా పున ప్రతిష్టాపన కార్యక్రమం జరగనుండగా దేవరుప్పుల మండలానికి చెందిన భక్తుడు ప్రముఖవ్యాపారవేత్త బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఆలయానికి శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వెండి విగ్రహాలు మకర తోరణం బహుకరించారు. దేవాలయానికి సమర్పించిన వెండి విగ్రహాలను ఊరూరా ఊరేగింపు కార్యక్రమానికి మంత్రి దయాకర్ రావు ఆ వాహనానికి కొబ్బరి కాయ కొట్టి, విగ్రహాలకు పూజలు చేశారు.

పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇస్తున్న హామీలు ప్రగతికి సోపానాలని, పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక 11వ వార్డు పరిధిలోని కరెంట్ ఆఫీస్ నుండి పెదమోరీ వరకు అలాగే వీవర్స్ కాలనీలో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ అభ్యర్థి శ్రీరామ్ శ్రీనివాస్, 11వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ అభ్యర్థి బొంతపల్లి నాగరాజులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కార్యకర్తలతో పార్టీ హామీలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్టీ, ఎస్సీ డిక్లరేషన్లు తదితర పథకాలను వెంటనే అమలు పరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు ఉడత రవి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక శివరాజ్ యాదవ్, పట్టణ కిసాన్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, ఆలేరు సిద్ధిరాములు, సోషల్ మీడియా కన్వీనర్ సతీష్, మాజీ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, బిరు సత్యనారాయణ, శ్రీనివాస్, రచ్చ సత్యనారాయణ, నోముల రాజు, వల్లాల భాను తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా వైద్యులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కుందారం గ్రామానికి చెందిన కొమ్మురాజు పరుశరాములు రజక ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని జనగామ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణకార్ రాజు బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కొమ్ము లక్ష్మి వారి కుమారులు సంపత్ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వీరి వెంట రజక సంఘం గౌరవ అధ్యక్షులు రాములు, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంగ నాగరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రజక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎదునూరి వీరన్న, పాలమాకుల నరసయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శ్రీహరిని కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా బుధవారం లింగాలగణపురం మండల బీఆర్ఎస్ నాయకులు కలిసి హర్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో లింగాలగణపురం పిఏసిఎస్ డైరెక్టర్ వేముల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు మోటే వీరస్వామి, ఉప్పల మధు, మీసాల కృష్ణ, రేగు అంజయ్య, వర్రే ఐలయ్య ఉన్నారు.

ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, సీజనల్ వ్యాధులను అరికట్టాలని కోరుతూ బుధవారం ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదుట ధర్నా నిర్వహించి డాక్టర్‌కు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీవైఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం మాట్లాడుతూ మండలం మొత్తం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమని, ఆదివాసి గిరిజన పేద ప్రజలు నివసిస్తున్న ఏరియా సీజనల్‌గా వచ్చే వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తే విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజల పై మోయలేని ఆర్థిక భారం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డెంగ్యూ లాంటి పరీక్షలు చేయించుకోవాలంటే ఆసుపత్రుల్లో సౌకర్యాలు లేవని, తక్షణమే ఏజెన్సీ ప్రాంతాలలో అన్ని ఏరియాలలో వైద్య క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిడికొండ మహేష్, మేకపోతుల నరసయ్య, మహంకాళి సతీష్, సత్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి

పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

ఏలాంటి విద్వేషాలు లేకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రతీ కార్యకర్త సమన్వయంతో పని చేస్తూ ముందుకు వెళ్లాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో భవిష్యత్ కార్యాచరణపై తొర్రూరులోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్త గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రవేశ పెట్టబోయే సంక్షేమ పథకాలు వివరించాలని సూచించారు. తాను ఎన్నికల కోసం రాలేదని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఇదే నియోజక వర్గంలో నివాసం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్త దయాకర్ రావు పెట్టే ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని, ప్రతీది తాను గమనిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్‌ల అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ ధర తగ్గింపు పై హర్షం

మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తొర్రూరు

దేశ వ్యాప్తంగా రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ వంట గ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం తొర్రూరులో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా తొర్రూరు అర్బన్ మండలం అధ్యక్షురాలు పల్లె రజిత మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రక్షాబంధన్ పండుగ కానుకగా గ్యాస్ ధరను తగ్గించారని, పేద ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకున్నారు అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ నిర్ణయం తీసుకోవడం మహిళా లోకానికి రాఖీ పండుగ శుభ కానుక ఇచ్చినందుకు వారికి మహిళా లోకం తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీసరస్వతి, నాగలక్ష్మి, కీర్తి, యమున, రజియా, వరలక్ష్మి, ఉమ, యశోద, మంజుల, రామతార తదితరులు పాల్గొన్నారు.



1న కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ అతిరథ మహారధులు వస్తున్నారు. బుధవారం ఆత్మకూర్ మండలం గూడెప్పాడ్ సెంటర్లో కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అగ్రంపహాడ్ సమ్మక్క సారక్క జాతర సమీపంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో సెప్టెంబర్ 1న శుక్రవారం జరిగే కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్‌రావు దళ్వి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్,టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంభానీ చంద్రశేఖర్ రావు,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శోభరాణి,దొమ్మాటి సాంబయ్య, జిల్లాల అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి,ఎర్రబెల్లి స్వర్ణ మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొంటారని ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు,అభిమానులు పాల్గొని నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సెప్టెంబర్ 2న పింగళి కళాశాలలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

సెప్టెంబర్ 2న పింగళి కళాశాల లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి యం. మల్లయ్య తెలిపారు. ఉద్యోగాలు యాత్ర మీ కోసం, మీ స్థలంలో డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ సెప్టెంబర్ 2 2023న హనుమకొండ జిల్లాలో ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం హనుమకొండ లోని పింగిల్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల లో సెప్టెంబర్ 02, 2023 ఉదయం 9:30 గంటలకు ప్రారంభం అవుతుంది విద్యర్హత:- ఎస్ ఎస్ సి నుంచి పీజీ వరకు అర్హులన్నారు. ఇ ఉద్యోగ మేళా కు హాజరైన వారు 20కి పైగా ప్రముఖ కంపెనీల నుండి 1000 కంటే ఎక్కువ ఉద్యోగాలు లను పొంద వచ్చు. అంతేకాకుండా, అర్హతగల అభ్యర్థులు ఆన్-ది-స్పాట్ ఆఫర్ లెటర్‌లను అందుకోవచ్చు, ఇది తక్షణ ఉద్యోగాలు కోసం వెతుకుతున్న వారికి గొప్ప ప్రయోజనాన్ని పొంద వచ్చు ఆయన తెలిపారు.

దళితబంధు దరఖాస్తు తేదీని పొడగించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకానికి దరఖాస్తు.ఈనెల 31 తేదీ చివరి తేదీ అని ప్రకటించడం కనీసం నెలరోజులు వరకు అయినా దరఖాస్తు దళితు లు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాల్సి ఉండేది ఈరోజు వివిధ గ్రామాలలో సాటింపు ద్వారా తెలపండని జిల్లా అధికారుల నుండి సాయంత్రం మూడు గం టలకు సమాచారం. వివిధ గ్రామాలకు అందింది కులము. మరియు ఆదాయ ప త్రాలు లేక చాలా మంది దరఖాస్తు చేసుకునేందుకు. వీలు లేకుండా అతి తక్కువ మందికి అవకాశం కల్పించే దృష్టిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితమైన.. ప్రకటనలు చేసి దళితులకు అన్యాయం చేస్తుందని అందులో ఆగస్టు 31. సెలవు దినం కావడం ఒకరోజు దరఖాస్తుకు గడువుఉన్నందున ఈ పథకానికి చాలామంది దూరం అవుతారని వెంటనే దళిత బంధు. పథకం దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా నెల రోజులపాటు పొడిగించాలని. జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళితులతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని దరఖాస్తు చేసుకున్న ప్రతి దళితులకి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం



నవతెలంగాణ-శాయంపేట

బీఆర్ఎస్ పాలనలో శాయంపేట మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శాయంపేట మండలంలో గత నెలలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గ అభివీద్ధి కోసమే అధికార బీఆర్ఎస్‌లో చేరుతున్నానని చెప్పి, నాలుగు సంవత్సరాలు గడిచిన శాయంపేట మండలం మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హైవేకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏ మండల కేంద్రమైన అభివద్ధి చెందిందని, శాయంపేట మండల కేంద్రంలో అభివద్ధి జరగకపోవడం దురదష్టకరమన్నారు. ప్రతిపక్షాల ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వ నిధులతో అసంపూర్తిగా డబుల్‌రోడ్డు నిర్మాణం చేసిన ఎమ్మెల్యే, మురుగు నీరు పోవడానికి సైడ్ కాలువ నిర్మాణం చేపట్టకపోవడం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయలేదన్నారు. ఆత్మకూరు నుండి శాయంపేట వరకు రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన నిరుపేదలకు ముఖ్యమంత్రితో మాట్లాడి మూడు నెలల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయిస్తామని చెప్పి సంవత్సర కాలం గడిచిన ఇచ్చిన హామీని నిలుపుకోలేదని అన్నారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలకు పోయే రోడ్లు దెబ్బతిని ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న తాత్కాలికంగా దెబ్బతిన్న రోడ్ల నిర్మాణం ఇప్పటివరకు చేపట్టలేదన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాబోయే ఎన్నికలలో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, ప్రధాన కార్యదర్శులు చిందం రవి, హైదర్, మారెపల్లి రవీందర్, నరేష్ రెడ్డి, జగన్, లక్ష్మణరావు, మొగిలి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సేవే ప్రధానలక్ష్యంగా లయన్స్ అంతర్జాతీయ సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆ సంస్థ మల్టిపుల్ మాజీ చైర్మన్ ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.లైన్స్ 320 ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో లయన్స్ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 500 మందికి పైగా వరద బాధితులకు ప్రత్యేక కిట్లను అందజేశారు కిరాణా సామాన్లు పలు వస్తువులు దుస్తులు ఇందులో ఉన్నాయి .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మనం అంతర్జాతీయ సంస్థకు ఇచ్చినవి మళ్ళీ విపత్తులు జరిగినప్పుడు మనకు అందజేస్తారని తెలిపారు.కరోనా సమయంలో కానీ ఇటీవల వరద బాధితుల కోసం పెద్ద ఎత్తున ఎల్ సి ఐ ఎఫ్ సహకారాన్ని అందించిందని గుర్తు చేశారు.కంటి ఆసుపత్రిలో కూడా లైన్స్ సంస్థ ప్రజలకు ఎంతగానో సహకారాన్ని అందిస్తుందని తెలిపారు.దివ్యాంగులకు అవసరార్థులకు ఎంతో సహాయం చేస్తుందని లైన్స్ సేవా కార్యక్రమాలను వివరించారు.ప్రజలు కూడా సంస్థ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.తమ సమీప బంధువులు చనిపోయినప్పుడు నేత్రాలను శరీర దానం చేయడం ద్వారా మరికొందరికి ప్రాణం పోసినట్లు అవుతుంది అని తెలిపారు.గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జూలైలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరదల సమస్య తల ఎత్తినప్పుడు తాము పెద్ద ఎత్తున సహకారాన్ని అందించామని తెలిపారు.నగరంలోని పలు కాలనీలలో బాధితులకు పెద్ద ఎత్తున సహకారాన్ని అందించామని అలాగే ఏటూరునాగారం ములుగు తదితర ప్రాంతాలలో సహాయపడినట్లు తెలిపారు.జూలై 1వ తేదీన ప్రారంభమైన ఉచిత అల్పాహార కార్యక్రమం హనుమకొండ వరంగల్ తొర్రూరు జనగామలలో రెండు నెలల నుండి విజయవంతంగా నడుస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్లు కన్నా పరశురాములు పొట్లపల్లి శ్రీనివాసరావు డాక్టర్ సుధాకర్ రెడ్డి చందర్ లయన్స్ నాయకులు వనం గోపాల్ రావు రాంగోపాల్ రెడ్డి సుధాకర్ రెడ్డి జయశ్రీ అజిత్ కుమార్ ఉపగవనరులు కుందూరు వెంకటరెడ్డి డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య సుభాష్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మర్రి జనార్దన్‌పై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె శ్రీరంగనాథ్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్ కుమార్ ఆధ్వర్యంలో హన్మకొండ పోలీస్ స్టేషన్లో నాగర్ కర్నూల్ ఎంఎల్ఏ మర్రి జనార్దన్‌రెడ్డిపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో10వ డివిజన్ యూత్ అధ్యక్షుడు బక్కి అఖిల్ గారు,9వ డివిజన్ యూత్ అధ్యక్షుడు సాంబరాజు హర్షవర్ధన్, యువజన కాంగ్రెస్ నాయకులు కత్తుల రోహన్, బంటి, అస్లాం, మహేష్, పల్లపు పవన్, నితీష్, సౌమిత్, రాకేష్, కుమార్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



లేబర్ కాలనీ ఇకపై సంపన్నుల కాలనీ

ప్రజలకు సేవ చేయడం నాకర్తవ్యం, బాధ్యత

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఏర్పాటుతో ఈప్రాంతం ఎంతో అభివద్ధి చెందుతుందని, లేబర్ కాలనీ ఇకపై సంపన్నుల కాలనీగా మారనుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 18వ డివిజన్ పరిధిలోని ఇండస్ట్రియల్ హౌసింగ్ కాలనీ, ఎస్ ఆర్ టి, టిఆర్టి కాలనీ వెల్ఫేర్ లేబర్ కాలనీ ఆధ్వర్యంలో తమ స్థల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎమ్మెల్యే నరేందర్ సుముగం చేసిన సందర్భంగా కతజ్ఞతగా బుధవారం లేబర్ కాలనీ నుండి అమరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ ను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ నాపై చూపిస్తున్న అభిమానులకి ధన్యుడనని మీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సుమగం చేయడం తన బాధ్యత అన్నారు. వరంగల్ తూర్పు



నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి తను మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వస్కుల బాబు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమలో స్పీడ్ పెంచిన కారు

అభ్యర్థుల ఎంపికలోనే ప్రధాన ప్రతిపక్ష పార్టీలు

నవతెలంగాణ-హనుమకొండ

మరో మూడు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ఎన్నికల హడావుడి మొదలైంది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఈసారి ప్రభుత్వ వ్యతిరేకత తప్పక ఉంటుందని భావించిన ప్రధాన ప్రతిపక్షాలు అధికార బి ఆర్ఎస్ పార్టీ ఇంత తొందరలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తుందని అందులో దాదాపు మొత్తం అభ్యర్థులు 119 స్థానాలకుగాను 115 స్థానాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో కొంత డిఫెన్స్‌లో పడిపోయారనేది వాస్తవం ఇక వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ కు మళ్ళీ టికెట్ కేటాయించడంతో ఆయన సోమవారం నుండి ఎన్నికల ప్రచారం కూడా అట్టహాసంగా ప్రారంభించారు. సోమవారం ఆయన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశం కూడా హన్మకొండ హంటర్ రోడ్ లోని విష్ణు ప్రియ గార్డెన్లో దాదాపు 3,000 మందితో డివిజన్ స్థాయి కార్యకర్తల నుంచి కార్పొరేటర్ల వరకు సమీకరించి ఎన్నికల ప్రచారం కూడా మొదలు పెట్టాడు. ప్రతి డివిజన్ కు ఇన్చార్జిలను కూడా నియమించి సెప్టెంబర్ 1 నుండి ప్రతిరోజు రెండు డివిజన్లలో అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ తన ప్రచార కార్యక్రమాల షెడ్యూల్ ని కూడా విడుదల చేశారు. దీంతో అన్ని పార్టీలకన్నా ముందుగా అధికార బి ఆర్ ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గంలో ప్రచారంలో ముందుకు దూసుకెళ్తుంది

కాంగ్రెస్ లో నువ్వా నేనా !

ఇక పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నువ్వా నేనా అన్న చందంగా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇన్ని రోజులు ఇక్కడ డిసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి మాజీ డిసిసిబి అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి మధ్యన పోటీ ఉందని అనుకుంటే చివరి సమయంలో ఈ నియోజకవర్గంలో 11 మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. సాగరికరావు, ప్రభాకర్ రెడ్డి లతోపటు మరికొంతమంది ఈ సీటుపై కన్నేయడంతో కాంగ్రెస్ పార్టీ ఎవరికి సీటు ఇవ్వాలో అధిష్టానం ఎటు తేల్చుకోలేక పోతుంది ఈ సీటుపై సందిగ్ధత చివరి లిస్టు వరకు కొనసాగే అవకాశం ఉంది

బిజెపిలో కూడా పోటాపోటీ..

ఇక కేంద్రంలో మేమే అధికారంలో ఉన్నాం ఈసారి రాష్ట్రంలో కూడా అధికారంలోకి వస్తామని గట్టి పోటీలో ఉన్న బిజెపిలో కూడా టికెట్ల కొట్లాట గట్టిగానే ఉంది జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి మధ్య పోటీ తీవ్రంగానే ఉన్న మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ ఎంపీ చాడా సురేష్ రెడ్డి లతో పాటు మరి కొంతమంది ఈ సీటుపై కన్నేశారు. ఏకంగా ఏనుగుల రాకేష్ రెడ్డి అదిష్టానం తనకు సీటు ప్రకటించిందని బుధవారం సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపిలో కూడా మొదటి లిస్టులో నియోజకవర్గం ఉండటం కష్టమే.. ఇలా మూడు ప్రధాన పార్టీలను పోల్చుకుంటే అధికార బి ఆర్ ఎస్ పార్టీ లోనే ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా కారు ప్రచారంలో స్పీడ్ అందుకుంది.

సేవా భావానికి మారుపేరు ఎర్రబెల్లి ట్రస్ట్

లైసెన్స్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి



నవతెలంగాణ-రాయపర్తి

ప్రజాసేవ అనే భావానికి ప్రతిబింబంగా ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తుందని రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు. మైలారం, పెర్కవేడు గ్రామాలకు చెందిన సుమారు 200 మంది వాహనదారులకు బుధవారం డ్రైవింగ్ లైసెన్స్ లెర్నింగ్ పత్రాలను పంపిణీ చేశారు. లైసెన్స్ మేళాకు వచ్చిన వారికి మధ్యాహ్నం భోజన సదుపాయాని కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలనేదే ఎర్రబెల్లి ట్రస్ట్ లక్ష్యం అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ అనేది చట్టపరమైన అవసరం మాత్రమే కాదు అని ఒక బాధ్యత అన్నారు. మనిషి హడావిడి జీవన గమనంలో వాహనం లేనిదే ప్రయాణం ముందుకు సాగదు అలాంటిది వాహనాన్ని నడిపే డ్రైవర్ కు లైసెన్స్ అనేది అత్యంత కీలకం అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే యువత జిల్లా కేంద్రానికి వెళ్లి లైసెన్స్ పొందాలి అంటే కొంత ఖర్చు, కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది దీన్ని దష్టిలో పెట్టుకొని ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనే లైసెన్స్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, మైలారం సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, నాగపూరి సోమయ్య, భాషబోయిన సుధాకర్, ప్రోగ్రాం ఇంచార్జీలు అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, సత్తూరి నాగరాజు, గారే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పండుగ వేడుకలు





నవతెలంగాణ-మట్టెవాడ

రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏకశిల డిజి స్కూల్ విద్యార్థులు అనాధ పిల్లలకు రాఖీలు కట్టి అనాధలకు అండగా మేము ఉంటామని భరోసాను ఇచ్చారు. వరంగల్ శివనగర్‌లోని ఏకశిల డిజి స్కూల్ యాజామాన్యం, ఏకశిలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ లోని డాన్ బోస్కో అనాధ ఆశ్రమానికి విద్యార్థులను తీసుకువెళ్ళారు. విద్యార్థుల చేత అక్కడి పిల్లలకు రాఖీ కట్టించడం ద్వారా వారిలో సంతోషాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి పిల్లలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏకశిల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పిల్లలందరికీ పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపల్ లవకుమార్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : అన్నాచెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అపురూప బంధానికి ప్రతీక రక్షాబంధన్ పర్వదినంఅని ఎస్సై దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో బుధవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు ఎస్సై దేవేందర్, తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మామిడి పద్మ ప్రిన్సిపల్ అనురాధ, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో గల అల్టిట్యూడ్ పాఠశాలలో కరస్పాండెంట్ పుస్కూరి కార్తిక్ రావు ఆధ్వర్యంలో రాఖీ ఉత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాఖీ కట్టుకుని నీను నీకు రక్షా నాకు ,నీవు రక్షా మనందరం దేశానికి రక్షా అని అన్నారు.అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకై ప్రతీ పౌరుడు కంకణ బద్ధుడై ఉండాలని చెట్లను మొక్కలను కాపాడి రాబోవు తరాలకు అందించాలని కోరుతూవిద్యార్థులచే చెట్లకు రాఖీ కట్టించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పిఈటీ కర్రె తిరుపతి, క్రీష్టాకర్, మొగిలి, కార్తిక్, అంబేత్కర్, రాజేశ్వరి, మమత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు రాఖీలు కట్టిన విద్యార్థినిలు

కాశిబుగ్గ : రాఖీ పండుగ సందర్భంగా బుధవారం కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఇంతేజర్ గంజ్ పోలీసులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ అన్న చెల్లెల అనుబంధానికి, అక్క తమ్ముళ్ల ఆప్యాయతకు రాఖీ పండగ నిలువుటద్దంలా నిలుస్తుందన్నారు. తమ పాఠశాల విద్యార్థినిలు ఇంతేజర్ గంజ్ పోలీస్ లకు, అగ్నిమాపక శాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, సిబ్బందికి రాఖీలు కట్టారని దానికి వారంతా ఎంతో సంతోషించారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి: మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం ముందస్తు రాఖీ పండుగ సంబరాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా సోదర భావంతో మెలగాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రి జనార్దన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు అప్రజాస్వామికం

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ నాయకులపై వాళ్ల కనిపిస్తే గన్నులతో పేల్చేస్తామని చేసిన అనుచిత వ్యాఖ్యలు అప్రజాస్వామికం అని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ అన్నారు.మండల కేంద్రం లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బిఆర్ఎస్ సభలోకాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే గన్నులతో పేల్చేస్తామని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పై పర్వతగిరి ఎస్సై వీరభద్రరావు కు కంప్లైంట్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, పంతంగి దేవేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ ప్రభాకర్, కుమార్, అఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి



నవతెలంగాణ-హన్మకొండ

ఖమ్మం, కరీంనగర్ మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లు వరంగల్ కార్పొరేషన్ లో కూడా రూ.19వేలు ఇవ్వాలనిసిఐటియు -టిఎంఆర్పిఎస్‌మున్సిపల్ సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం సిఐటియు మరియు పిఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్, దాస్యం వినయభాస్కర్ గకు హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మెమోరాండం అందించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య, టిఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి , మున్సిపల్ జేఏసీ నాయకులు వేల్పుల ధర్మరాజు, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్‌వై బాబు, నవనీత, టిఎంఆర్పిఎస్ నాయకులుమున్నంగి రఘు, బొక్క ఏలియా, రాజారపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



నవతెలంగాణ-రాయపర్తి

గులాబీ కండువా కప్పుకున్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటా అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని కొండాపురం, పెర్కవేడు గ్రామాలకు చెందిన పలువురు మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ ఇంచార్జ్ గుగులోత్ జాజు నాయక్, కొండాపురం సర్పంచ్ కోదటి దయాకర్ రావు, ఎంపీటీసీ బండి అనూష రాజబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరాస్వామి, ఉప సర్పంచ్ మంగిశెట్టి రాజ్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో బహుజన రాజ్యాన్ని ఆపలేరు

నవతెలంగాణ-కాశిబుగ్గ



బీసీల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు వారిని రాజకీయంగా ఎదగకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని, అక్రమ అరెస్టులతో బహుజన రాజ్యాన్ని ఆపలేరని బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు బుధవారం చలో సూర్యాపేట వెళ్తున్న నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. ఈసందర్భంగా మంద శ్యామ్ మాట్లాడుతూ సూర్యాపేట డి సి ఎం హెచ్ చైర్మన్ వట్టి జానయ్య యాదవ్ పై మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేస్తున్న దౌర్జన్యాన్ని ఖండించారు. బీసీ కులానికి చెందిన జానయ్యపై మంత్రి జగదీశ్వర్ రెడ్డి దాదాపు 170 కేసులు పెడుతూ అక్రమ అరెస్టులు చేయిస్తూ వేధించడం సిగ్గుచేటు అన్నారు. బీసీలు రాజకీయంగా ఎదురకుండా ఉండేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జానయ్యపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, లేనియెడల బహుజలంతా ఏకమై కెసిఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి వెంకటాపురానికి చెందిన రమేష్ బుధవారం అనారోగ్యంతో మతి చెందగా బీఎస్పి జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుండాల మదన్ కుమార్‌లు రమేష్ మతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆధైర్యపడవద్దని తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.. కార్యక్రమంలో బీఎస్పి జిల్లా నాయకులు గజ్జి దయాకర్, సాంబయ్య, కుమార్, ప్రవీణ్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్‌వ్యవసాయ మార్కెట్ సమీపంలోని బాలాజీ నగర్ వాసులు బుధవారం బ్రాహ్మణ పోచమ్మ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా శ్రావణమాసంలోజరుపుకునే విధంగానే ఈసారి కూడా కాలనీవా సులు పోచమ్మ తల్లికి బోనం,గాజులు,పట్టుచీరసమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పటి సులోచన సారయ్య, రాములు, తూర్పాటి కరంచంద్, నాయకులు పత్రి సుభాష్, పత్రి రాజ పోషాలు, గంధం గోవింద్,తూర్పాటిరఘు, యాకయ్య సతీష్ శ్రీను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సైడ్ బర్మ్ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రం నుండి జోగంపల్లి వరకు రూ. 1 కోటి 20 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులలో రోడ్డు పక్కన సైడ్‌బర్మ్ పనులు చేపట్టకపోవడంతో భారీ వాహనాల వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య అన్నారు. బుధవారం రోడ్డు పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ రోడ్డుపనులు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేశారని ఆరోపించారు. జూలైలో కురిసిన భారీవర్షాలకు అనేక చోట్ల రోడ్డు పగుళ్లబారిన పడిందని అన్నారు. రోడ్డు పక్కన మొరం పోయాల్సి ఉండగా, ఆ పనులు చేపట్టలేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్ తో రోడ్డుకు ఇరువైపులా సైడ్ బర్మ్ పనులు చేయించి ప్రమాదాలను అరికట్టాలని అధికారులను కోరారు. ఆయన వెంట మండల కార్యదర్శి తట్ల రమేష్, చేనేత విభాగం అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాజ్ కుమార్, ఆడెపు అశోక్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4న మండల సర్వసభ్య సమావేశం

దామెర : మండల సర్వసభ్య సమావేశము సెప్టెంబర్ 4న సమావేశాన్ని నిర్వహించ నున్నట్లు ఎంపీడీవో కాసర్ల రవీందర్ తెలిపారు .ఎంపీపీ కాగితాల శంకర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు వివిధ శాఖల అధికారులు నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

చర్లపాలెం ఉప సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ ధర్మారపు శ్రీనివాస్, వార్డ్ మెంబర్ పులుగుజ శారద రామచందర్, వార్డు మెంబర్ చిట్టిమల్ల మంజుల వెంకన్నలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి హనుమాన్ల ఝాన్సీరెడ్డి సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బుధవారం ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్లపాలెం సొంత గ్రామానికి చెందిన మా ఊరు ఆడబిడ్డ ఎమ్మెల్యేగా పోటీ చేస్తుండడంతో వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై మరింత అభివృద్ధి చేస్తారనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి : వెంకన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో ఈనెల 4వ తేదీన జరిగే గిరిజన సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆంగోతి వెంకన్న నాయక్ కోరారు. బుధవారం మహబూబాబాద్‌లో గిరిజన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మాలోతు కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంగోతు వెంకన్న నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకి ఇచ్చిన హామీ నిలబెట్టుకోకుండా మరల గిరిజన సమాజాన్ని మోసం చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమైందన్నారు. నాలుగో తారీఖున గిరిజన సంఘం జిల్లా మహాసభ జరుగుతుందని, ఈ మహాసభలో జిల్లాల్లో గిరిజన ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సమస్యలపై ప్రజా పోరాట ఉధృతం చేయడానికి మహాసభ ఉపయోగపడుతుందన్నారు. ప్రజలందరూ గిరిజనులుమహాసభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బానోత్ వెంకన్న నాయక్, భూక్యా హరినాయక్, మలోతు కిషన్ నాయక్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ఉపాధ్యాయ సంఘాల నేతలు, రాజకీయ నాయకుల మద్దతు

నవతెలంగాణ-జనగామ



విద్యాశాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులుగా సేవలందిస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్‌ని అందించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు హాజరై సంఘీభావం ప్రకటించారు. బుధవారం దీక్షా శిబిరంలో పాల్గొన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ తమ భాజపా రాష్ట్ర, జాతీయ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, క్రమబద్ధీకరించేందుకు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెడతామని హామీ ఇచ్చారు. తక్షణమే కనీస వేతనాలు చెల్లించేలా తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామని, ఎంటిఎస్ అమలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. తొందర్లోనే ఎంటిఎస్ సాధిస్తామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ ప్రతినిధులు బైరగోని దయాకర్, గోలి రవీందర్ రెడ్డి, తాడూరి రమేష్, జింక దిలీప్, డీపీఓ నరేష్, మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా విద్యా శాఖలో చాలీచాలని వేతనాలు తీసుకుని శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా నియామకమైన ఎస్ఎస్ఏ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, భారత అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పునుఅనుసరించి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మంగు జయప్రకాష్, జిల్లా కార్యదర్శి మధు, జనగామ మండల కార్యదర్శి సుధీర్ రెడ్డి, టీపియుఎస్ ప్రధాన కార్యదర్శి చల్లా తిరుపతిరెడ్డి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లాఅధ్యక్షుడు అర్జున్ కుమార్, ఉపాధ్యక్షులు పోతుగంటి నరసయ్య సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాకీ వెంకటేశ్వర్లు, ప్రజ్ఞాపురం వెంకన్న, సమ్మయ్య, రఘుపతి, పర్వీన్, ఏం.బాబు,నర్సింహులు, మహాలక్ష్మి పుష్పలత అరుణ, ఆంజనేయులు, రాధిక, జ్యోతి, రమణ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు షాక్.. బీజేపీలో చేరికలు

నవతెలంగాణ-నర్సింహులపేట



డోర్నకల్‌లో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని నియోజకవర్గ ఆశవాహ అభ్యర్థి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో నర్సింహులపేట మండలం కొమ్ములవంచ, జయపురం శివారు బక్క తండాకు చెందిన సుమారు 15 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు భాజపా జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో భాజపా బలోపేతానికి బానోత్ ప్రభాస్ నాయక్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. డోర్నకల్‌లో ప్రభాస్‌నాయక్ రాకతో నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.అనంతరం డోర్నకల్ నియోజకవర్గ ఆశవాహ అభ్యర్థి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి పాలనకు ఆకర్శితులై పలువురు యువత బిజెపిలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం సురేష్, భాజపా నాయకులు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన పోరెడ్డి

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలం బండ్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వేమల్ల వెంకట్ రెడ్డి కుమారుని వివాహంలో జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి పాల్గొని బుధవారం నూతన దంపతులను ఆశీర్వదించారు.

నూతన ఎంపీడీవోను కలిసిన కేవీపీఎస్ నాయకులు

నవతెలంగాణ-నరసింహులపేట



నర్సింహులపేట మండల కేంద్రంలో నూతనంగా అధికార బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో భారతిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) అధ్యక్ష కార్యదర్శులు కురంది సురేష్, మందుల యాకూబ్ పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో ఉన్నటువంటి ప్రజా సమస్యలు, దళితుల సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు.

విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నరసింహులపేట



నర్సింహులపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో చిన్నగూడూరు 6టీవీ విలేఖరి దాసరి అనిల్‌కు మద్దతుగా నర్సింహులపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. విలేకరులపై జరుగుచున్న దాడులను ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహులపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండబత్తిని రవి కుమార్, ప్రెస్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్యామెట్రీ బాక్స్‌లు అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మేచరాజుపల్లి ప్రభుత్వ హై స్కూల్, ప్రైమరీ స్కూల్‌లో చదువుతున్న 220 మంది విద్యార్థులకు గుంటూరు వాస్తవ్యులు కోలిశెట్టి సమతేషిని మోహన కృష్ణ దంపతుల దాతృత్వంతో జ్యామెట్రీ బాక్స్‌లు అందించినట్లు మేచరాజు పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శాగంటి స్వామి తెలిపారు. బుధవారం ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ సహాయాన్ని మోహన కృష్ణ వారి సతీమణి సమతేషీని పుట్టినరోజు పురస్కరించుకొని వారి గుర్తింపుగా చిన్న సహాయాన్ని అందించే కార్యక్రమాన్ని హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రామక్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకృష్ణ చాలా మంది దాతల సహకారంతో గతంలో కూడా స్టడీ మెటీరియల్స్ ప్లేట్స్ వాటర్ బాటిల్స్ అందించారన్నారు. విద్యార్థులకు వీటిని అందించడం పట్ల పంపించిన వారికి కృతజ్ఞతగా ఉంటూ ఇక్కడికి తెప్పించి ఇచ్చిన వారిని అభినందిస్తూ వీరికి ఘనంగా శాలతో సత్కరించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా విద్యార్థులకు అవసరపడే కొంత సహాయాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం సంపత్ రావు, ఉపాధ్యాయులు శశి కుమార్, రమేష్, చాంద్, సంపత్, రాజ్ కుమార్, భాస్కర్, చంద్రశేఖర్, రాకేశ్ తదితరులు ఉన్నారు.



ట్రాన్స్‌జెండర్లు ఓటు హక్కు పొందాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ట్రాన్స్‌జెండర్లు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక విజ్ఞప్తి చేశారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రధానంగా మూడు ముఖ్యంశాలను అధికారులకు సూచించారు. మొదటిదిగా పిడబ్ల్యూడి మార్కింగ్ పై దృష్టి పెట్టాలన్నారు రెండవ దిగా థర్డ్ జెండర్ వారు ఓటు హక్కు పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మూడవదిగా సెక్స్ వర్కర్స్ కూడా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. థర్డ్ జెండర్స్ కోరిన విధంగా ఐడి కార్డ్స్ ఇస్తామని అదేవిధంగా సంక్షేమ కార్యక్రమాలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి హైమావతి, జిల్లా పంచాయతీ అధికారి నర్మద, థర్డ్ జెండర్లు, సెక్స్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓ సూపర్వైజర్లు ఎన్నికల విధానంపై అవగాహన పొందాలి...

బీఎల్‌వోలుగా వివిధ శాఖల నుండి నియమింపబడిన వారు పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన పొందాలని కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశం మందిరంలో బిఎల్ఓల పనితీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్ఓలకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని సందర్శించినట్లుగా ఫోటోలు పంపించాలని, పోలింగ్ కేంద్రాల వారీగా తొలగింపులు చేర్పులపై పూర్తి అవగాహన పొందాలని, 18 సంవత్సరాల యువ ఓటర్లను గుర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 250 కుటుంబాలు ఉంటాయని ఒక్కొక్క ఇంటిలో సుమారు నాలుగు నుండి ఆరు ఓట్లు ఉండే అవకాశం ఉందన్నారు. దివ్యాంగుల ఓటర్లను గుర్తించి మార్కింగ్ చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని వారిని గుర్తించాలన్నారు. అదేవిధంగా 80సంవత్సరములుపైబడిన వారిని కూడా గుర్తించాలన్నారు. మృతి చెందిన వారికి మరణ ధ్రువీకరణ పత్రం ప్రాతిపదిక కాదని తెలిపారు. ఎంపీడీవోలు ఎలక్ట్రోలతో ఎటువంటి సంబంధం లేదని ప్రతి పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పరిశీలిస్తూ లేని వాటిని గుర్తించి భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు పై చేపట్టే ప్రచారంలో భాగస్వాములు కావాలని విస్తృత ప్రచారం కొరకు పాటుపడాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేలా ఆవశ్యకతను తెలియజయాలన్నారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, డిపిఓ నర్మద, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.

వృద్ధాప్య పెన్షన్లలో భార్యా,భర్తలలో ఎవరు చనిపోయినా మరొకరికి పెన్షన్ వర్తింప చేయాలి

వృద్ధాప్య పెన్షను పొందుతున్న భార్య భర్తలలో ఎవరు చనిపోయినా భాగస్వాములుగా ఉన్న మరొకరికి వెంటనే పెన్షన్ వర్తింపచేయాలని కలెక్టర్ శశాంక తెలిపారు.బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో పెన్షన్ల మంజూరు పై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సన్యాసయ్య సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష 11 వేల 742 పెన్షన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. వీటిల్లో 86 శాతమే పంపిణీ జరుగుతున్నందున మిగతా 14 శాతం పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధాప్య పెన్షను పొందుతున్న భార్య, భర్తలలో ఎవరు చనిపోయినా భాగస్వాములుగా ఉన్న మరొకరికి తక్షణమే పెన్షన్ వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఓపీ పెన్షన్‌లు పొందుతూ భర్తలను కోల్పోయిన వారు 452 మంది ఉన్నారన్నారు. వారందరికీ పరిశీలన జరిపి అర్హత మేరకు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సదరం స్లాట్ బుకింగ్ తీరును సమీక్షిస్తూ ప్రతి నెలలో నాలుగు సార్లు స్లాట్ బుకింగ్ నిర్వహిస్తున్నామని ప్రతి బుధవారం స్లాట్ బుకింగ్ ఉంటుందని రెన్యువల్స్ (ఫ్రెషర్స్) వేరువేరుగా నమోదు చేస్తున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించగా సాధ్యమైనంత వరకు స్లాట్స్ పెంచడంకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, స్లాట్ బుకింగ్ అధికారులు, డాక్టర్లు, పెన్షన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్

నవతెలంగాణ-కురవి



మండల కేంద్ర పరిధిలోని 30 డబుల్ బెడ్ రూమ్‌లను నాసిరకంగా నిర్మించిన కాంట్రాక్టర్‌పై సమగ్ర విచారణ చేపట్ట చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్‌లను సందర్శించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టించేందుకు ప్రతిష్టాత్మకంగా రూ.1.50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 30 డబుల్ బెడ్ రూమ్‌లను కాంట్రాక్టర్ కాసులకు కక్కుర్తి పడి నిర్మాణ పనులు నాసిరకంగా చేపట్టడమే కాకుండా పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టకుండా ప్రభుత్వాన్ని మోసం చేశాడని ఆరోపించారు.నిర్మాణ దశలో పర్యవేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వదిలేయడంతో కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్తితి నెలకొందన్నారు. ఇండ్లనిర్మాణ పనులు పూర్తవక ముందే నిరుపేద గిరిజనులు, చెంచు,ఎరుకల కులాలకు చెందిన వారికి కేటాయించి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోక నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో జీవనం సాగించడం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక కురుస్తున్న వర్షాలకు కాలనీ మొత్తం బురదమయంగా మారి నివాస ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, జిల్లాకలెక్టర్ ప్రత్యేక చొరువ తీసుకొని కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి కాంట్రాక్టర్ పై చట్ట రీత్యా చర్యలతో పాటు లైసెన్సును కూడా రద్దు చేయాలని, నాసిరకం నిర్మాణానికి సహకరించిన అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సీతారాం నాయక్, దేవా నాయక్, రాజా,కాలనీవాసులు రాములమ్మ, రమేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.



చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ

సెప్టెంబర్ 1న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు ఉపాధ్యాయ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం హామీ ఇచ్చిన 5571 పిఎస్ ప్రధానోపాధ్యాయుల మంజూరుఉత్తర్వులు, పండిట్ పీటిలకు పదోన్నతులు కల్పించాలన్నారు. ట్రెజరీలో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద ఉన్న పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈసాల లక్ష్మయ్య, చాట్ల పొట్టయ్య, సుధాకర్, బ్రహ్మయ్య, జూమ్యాలాల్ తదితరులు పాల్గొన్నారు.

బోధన అభివృద్ధిని మెరుగుపరుచుకుందాం

జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

ఉన్నతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా సైన్స్ పరమైన కత్యాధార వర్క్ షాప్ నిర్వహణ, 100శాతం పదవ తరగతి ఫలితాలు, ఫిజికల్ సైన్స్‌లో సులభతర బోధన అభివృద్ధిని మెరుగుపరుచుకోవాలని ఎఫ్‌పీఎస్‌టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు అనిల్ కుమార్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో జరుగుతున్న ఉన్నతి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కమిటీ బృందం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతి కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఎస్‌టి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, స్థానిక ప్రధానోపాధ్యాయులు బివి రావు, మండల ఇన్చార్జి విద్యాధికారి బానోతు రాము, ఉపాధ్యాయులు సుధాకరాచారి, వసుంధర, చంద్రమౌళి, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండలంలోని వల్మీడి గ్రామంలో గంట రాములు ఇటీవల మృతి చెందగా బుధవారం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి5000 రూపాయల ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల బాబయ్య, నీరటి చంద్రయ్య,ఉపసర్పంచ్ పిట్టల సోమన్న, నీరటి సోమన్న, మోకాటి కుమార్, పంగ నాగరాజు, గంట ఐలయ్య ,మహంకాళి రాజు, మోకాటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

నవతెలంగాణ-నర్సింహులపేట



అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జయపురం, రామన్నగూడెం, కౌసల్య దేవిపల్లి గ్రామాల్లో వాగు దగ్గర ట్రాక్టర్లు దిగకుండా జేసీబీతో కందకం తీశారు. ఆకేరువాగు నుండి ఇసుక అక్రమ తరలింపు నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష్, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ వర్కర్స్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపల్ వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ సెప్టెంబర్ 6న తొర్రూరు కేంద్రంగా జరుగు ప్రథమ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తొర్రూర్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహులు కోరారు. బుధవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం ముందు జిల్లా ప్రథమ మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో పని చేస్తున్న బిల్ కలెక్టర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, డ్రైవర్స్, వాటర్, కరెంట్ మెన్స్ పారిశుద్ధ కార్మికులు సుమారు 500 మంది నిత్యం సేవలందిస్తున్నరని వారందరినీ పర్మినెంట్ చేస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జరుగు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రామయ్య, భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి,బిళ్లకంటి సూర్యం, సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా తొర్రూర్‌డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, ఐఎఫ్టియు నాయకులు కే.సంపత్, నవీన్ ప్రసంగించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో వాటర్ సప్లై మెయిన్స్ అధ్యక్షుడు బొమ్మరబోయిన కుమార్, శ్రీరాములు,రామ్మూర్తి, కరెంట్ వెంకన్న, యాదమ్మ, వెంకటలక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వడగండ్లతో నష్టపోయిన రైతులకు...

నష్టపరిహారం చెల్లించాలి : చందు నాయక్

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా వ్యాప్తంగా మార్చి ఏప్రిల్ నెలలో కురిసిన అకాల, వడగండ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టరేట్ ఏవో రవీందర్‌కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ జనగామలో అకాల వర్షాలు వడగండ్ల వానలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారన్నారు.36వేల 697 ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని, 20,160 మంది రైతుల పంటలు నష్టం జరిగిందని తెలిపారు. ఈ పంట నష్టానికి ప్రభుత్వం వ్యవ సాయ శాఖ అధికారులు ఎనిమరేషన్ చేసి నష్టపరిహారం రూ. 36 కోట్ల 69 లక్షల 71,750 పంట నష్టం వాటిల్లినట్లు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి ఎకరాకు పది వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందిస్తామని జీవో జారీ చేసిందన్నారు. కానీ జీవో కాగితాలకే పరిమితమైంది తప్ప రైతుల ఖాతాలో డబ్బులు జమకాలేదని విమర్శించారు. వానకాలం సీజన్ ప్రారంభమై ముగుస్తుందని అయినప్పటికీ దిక్కుది లేద న్నారు. రుణమాఫీ సైతం పూర్తి స్థాయిలో జరగలేదని, బ్యాంకులు రైతులకు రుణాలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో తాత్సర్యం చేయడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని రూపొందించి రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతే రాజు అని చెప్పుకున్నారు కాని రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు సబ్సిడీలు అందించడంలో విఫలమయ్యారన్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఐదు ఎకరాలలోపు ఉన్న రైతాంగానికి ఎరువులు విత్తనాలు పూర్తి స్థాయిలో సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపరిహారాన్ని తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని లేకపోతే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, రైతు సంఘం సీనియర్ నాయకులు గురజాల లక్ష్మీ నరసింహ రెడ్డి, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తేజావత్ గణేష్ నాయక్, రైతు సంఘం నాయకులు కోయల్ కార్, గద్దం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హితానికి మట్టి గణపతి శ్రేయస్కరం

జిల్లా విద్యాశాఖాధికారి రాము

నవతెలంగాణ-లింగాలఘనపురం



పర్యావరణ హితానికి మట్టి గణపతి శ్రేయస్కరమని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. బుధవారం మండలం బండ్లగుడెం కేజీబీవీలో మట్టి విగ్రహాల ప్రాముఖ్యత పై నేషనల్ గ్రీన్ కార్ప్ ఆధ్వర్యంలో జరిగిన ఒక్క రోజు వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఈఓ రాము పాల్గొని మాట్లాడుతూ వినాయకుడి ఆవిర్భావం ప్రకృతి సహజ పదార్థాల నుండే జరిగిందని నమ్మే మనం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి ప్రకృతి విరుద్ధ పదార్థాలతో తయారైన గణపతికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రకృతి లోనుంచి ఆవిర్భవించిన ఆ మహా గణపతిని మట్టితో తయారు చేసి ప్రతిష్ఠించి,ప్రకతి ఒడిలో నిమజ్జనం చేద్దామని మనతో పాటు సకల జీవరాసులు సుఖ సంతోషాలతో జీవించేలా పండుగ జరుపుకుందామన్నారు. కార్యక్రమంలో జీఈసీవో గౌసియా బేగం, రాష్ట్రీయ ఎన్‌జీసీ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, ఎంఈవో చంద్రారెడ్డి,నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

మృతి చెందిన రైతు కుటుంబానికి ఝాన్సీ రెడ్డి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు కుటుంబానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని పీకే తండా గ్రామ పంచాయతీ జగ్నా తండా క చెందిన జాటోత్ శంకర్ తన సొంత పొలంలో పశుగ్రాసం కోసం గడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు కూడా కోయడంతో విద్యుత్ షాక్కు గురై మృతి చెందాడు.వారి కుటుంబానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధక్షుడు జాటోత్ రవి, మండల నాయకులు కందాటి అచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్, మొగిలి, శీను, రమేష్, బీకు ధర్మ, నవీన్, సోమన్న, గోపాతండ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా శవ పంచనామా జరిపి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ జగదీష్ తెలిపారు.

క్రీడలు సమైక్య స్ఫూర్తిని పెంచుతాయి

రిటైర్డ్ పీఈటీ రాములు, జాతీయ క్రీడాకారులు ఇట్టే సోమిరెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందాన్ని, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని పెంపొందించుతూ మనుషుల మధ్యన సమైక్యత స్ఫూర్తిని పెంపొందిస్తాయని రిటైర్డ్ పిఈటి అలువాల రాములు, జాతీయ క్రీడాకారులు, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు సోమిరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో బుధవారం తొర్రూర్ ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూర్ ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ పిఈటి రాములు, జాతీయ క్రీడాకారులు ఇట్టే సోమిరెడ్డి, ఈ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహిస్తున్న దంతాలపల్లి పిఈటి ప్రవీణ్ రెడ్డి ప్రస్తుతం వాలీబాల్ అసోసియేషన్‌కు వెన్నుదన్నుగా ఉంటూ ఉపాధ్యాయ, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ పీఈటి చెడుపాక ఐలయ్య, చిట్యాల పిఈటి వాలీబాల్ క్రీడాకారురాలు గీత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 5కే రన్‌లో పాల్గొన్న దంతాలపల్లి మేడం రేణుక, షూటింగ్ బాల్‌లో జాతీయ స్థాయిలో రాణిస్తున్న మధు శ్రావణ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి సోమేశ్వరరావు, విజయ్ కుమార్, వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి ఫణీంద్ర, కార్యక్రమం కో-ఆర్డినేటర్ రాయిపెల్లి యాకయ్య, సలహాదారులు జోగు వెంకన్న, అసోసియేషన్ సభ్యులు ఉడుగుల మధు, కొమ్మనబోయిన వెంకన్న, రంజాన్, సంతోష్, దర్గా హుస్సేన్, రఘు, రమేష్, రవికుమార్, ఉపేందర్ రెడ్డి, విజయ్, సాయి, మురళి, మధు, వెంకటరెడ్డి, మురళి, జాఫర్ అలీ పాల్గొన్నారు.

బీఎస్‌పీ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-గార్ల

బహుజన్ సమాజ్ పార్టీ అధ్వర్యంలో సూర్యపేటలో తలపెట్టిన మహాధర్నాకు వెళ్తున్న మండల బిఎస్‌పి పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని అ పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న అన్నారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ రాష్ట్ర బిఎస్‌పి పార్టీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో సూర్యాపేటలో తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళుతున్న మండల నాయకులను బుధవారం మండలంలోని అంజనాపురం గ్రామంలో ఎస్సై బానోత్ వెంకన్న అధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీసు స్టేషనులో నిర్బంధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అరాచక పాలనను వ్యతిరేకిస్తున్నందుకే బిఎస్‌పి నాయకులను అప్రజాస్వామ్య పద్దతిలో అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. అరెస్టయిన వారిలో నాయకులు మల్లేష్, వాగ్యి, పాండు, సుధాకర్ ఉన్నారు.

పాఠశాలల్లో రక్షాబంధన్...

నవతెలంగాణ-నర్సింహులపేట



మండలంలోని పెద్దనాగారం స్టేజీలో శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థుల మధ్య తరతమ్యలకు అన్న చెల్లెలుల కలసి మెలిసి ఉండాలని రాఖీ వేడుకలను జరిపినట్లు ప్రిన్సిపాల్ బిక్షయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బిక్షయ్య, ఉపాధ్యాయులు శారదా, ఉష, మంజుల, విజిత, మధు పాల్గొన్నారు.



బచ్చన్నపేట : రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రాథమికోన్నత పాఠశాల దబ్బకుంటపల్లిలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. విద్యార్థినీ,విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసికొని అన్నా,చెల్లెళ్ల మధ్యన ఉండే ఆప్యాయత, అనురాగాలను సోదర భావం పెంపొందించుకున్నారు. తర్వాత మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకయ్య గొట్టె,రత్నం,రఘుమూర్తి, ప్రవీణ్, రజితలు పాల్గొన్నారు.



లింగాలఘనపురం : మండలంలోని వనపర్తి పివిఆర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్‌పర్సన్ శ్రీలత రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ పి.వెంకటొరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పివిఆర్ మాట్లాడుతూ రక్షాబంధన్ ఒకరికి ఒకరి పట్ల విశ్వాసాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు విద్యార్థులకు రాఖీని ధరింపజేసి స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు పివిఆర్‌కిరాఖీని కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.




వెలకట్ట లేనిది 'రక్షా బంధన్'

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాఖీ పండుగ రోజు తమ ప్రియతమ అన్నయ్యకు వారి చెల్లెళ్లు ఎంతో అప్యాయతతో కట్టే రాఖీ వెలకట్టలేనిదని భూపాలపల్లి జిలా సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అలాగే మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల, కొయ్యూర్ గ్రామాల్లోని ప్రయివేటు పాఠశాలల్లో ముందస్తుగా ఘనంగా రాఖీ వేడుకలు నిర్వహించారు. సాయినివాణి విద్యానికేథన్, శ్రీ వాగ్దేవి, బ్రిలియంట్, విశ్వదీప్తి ప్రయివేటు పాఠశాలల్లో రాఖీ వేడుకలు నిర్వహించారు. పాటశాల కరస్పాండెంట్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖులకు రాఖీ కట్టిన విద్యార్థులు

నవతెలంగాణ-మహదేవపూర్

రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మిరాజయ్య, జెడ్పీటీసీ అరుణ,సర్పంచ్ శ్రీపతి బాపు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పోలిస్, సీఆర్పీఎఫ్ జవాన్లకు మహదేవపూర్ శిశుమందిర్ విద్యార్థులు రాఖీలు కట్టారు.

ఫ్రాబెల్ మోడల్ హై స్కూల్‌లో రక్షాబంధన్

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని ఫ్రాబెల్ మోడల్ హైస్కూల్‌లో బుధవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు రాఖీ కట్టించి అన్న చెల్లెల అనుబంధం పై మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, కరస్పాండెంట్ పబ్బ శివ శంకర్, డైరెక్టర్లు యాదగిరి, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.



తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ విభాగం అధ్యక్షునిగా పెండ్యాల వెంకటేష్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన పెండ్యాల వెంకటేష్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ విభాగం అధ్యక్షునిగా ఎంపికయ్యాడు. బుధవారం మండలం లోని సెల్పూర్ పెద్దమ్మ తల్లి దేవస్థానంలో ఈ ఎన్నిక జరిగింది. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు అట్టెం రమేష్ ముదిరాజ్ అధ్యక్షతన ఎన్నిరక నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్‌ను మండల యూత్ విభాగం అధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు అట్టెం రమేష్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్బీఐ రూ.లక్ష ఆర్థిక సాయం

నవతెలంగాణ - ములుగు

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన వారి కోసం ఎస్బీఐ జనరల్ మేనేజర్ నెట్వర్క్ దేబాశిష్ మిత్ర, డీజీఎం, వరంగల్ రీజినల్ మేనేజర్ వరంగల్ వివేక్ చంద్ర జైస్వాల్ తరపున బుధవారం ఎస్బీఐ ములుగు బ్యాంకు మేనేజర్ బి జనార్ధన్, ఎల్డిఎం టి రాజ్‌కుమార్ వరద సహాయం కోసం లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి అందించారు. ఈ కార్యక్రమంలో ఈడిఎం తుల రవి, ములుగు తాహాసిల్దార్ విజయభాస్కర్, కలెక్టరేట్ ఏవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో బుధవారం పదోవ వార్డులో ఇల్లందుల వెంకటమ్మ వయసు 65 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గోవిందరావుపేట మండలం జెడ్పిటిసి తుమ్మల హరిబాబు మతురాలి కుటుంబాన్ని పరామర్శించి మరణించిన కుటుంబ సభ్యులకు తన తరఫున 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్, మొనగాల వెంకన్న ఎండి ఫక్రుద్దీన్, తుమ్మల శివ, గూడ వంశి, జన్ను కరుణాకర్, మండల ప్రచార కార్యదర్శి జాలిపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ- మహాదేవపూర్

మహాదేవపూర్ గ్రామంలోని నిరుపేద ముస్లిం వృద్ధులు ఎండి ప్యారిబి, ముసాఖాన్ అనారోగ్యంతో మంచానికే పరిమితం అయ్యారు. వారి వద్ద మందులు కొనడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి. కొడుకులు కూడా ఎవరు లేరు. కూతురు వద్దే ఉంటున్నారు. కూతురు భర్త కూడా కొని సంవత్సరాల క్రితమే చనిపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారింది. వారి పరిస్థితి తెలుసుకుని ప్రొపెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి చేయూతనిచ్చారు. రూ.3000వేలు, బియ్యం బస్తా, నిత్యవసర సరుకులు బుధవారం అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్నవారికి తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఫౌండేషన్ మహాదేవపూర్ మండల్ మైనార్టీ ఇన్‌చార్జి ఎండి రఫీ, మహాదేవపూర్ మండల ఇన్‌చార్జి అన్కారి అశోక్, యూత్ ఇన్‌చార్జి చింతకింది రాజు, మీర్జా ముజామిల్ బేగ్, సభ్యులు పాల్గొన్నారు.

బీసీబంధునా.. బీఆర్ఎస్ బంధునా ?

అర్హులైన నిరుపేదలకు అన్యాయం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలం మల్లారం గ్రామంలో ఇటీవల సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ బంధు పథకం ద్వారా కుల వృత్తులు చేసుకుంటున్న వారిని ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశ్యంతో రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని చెప్పడంతో అందరు ఆనందం వ్యక్తం చేశారని, కానీ నిరుపేదలకు కాకుండా ఇక్కడ స్థానిక బీఆర్ఎస్ సర్పంచ్ కేవలం తన పార్టీకి చెందిన కార్యకర్తలకు పక్షపాతంగా ఇప్పించుకోవడం జరిగిందని బుధవారం బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నోరోజులుగా ఎదురుచూస్తున్న మా నోట్లో మట్టి కొట్టారని, దీనికి ప్రభుత్వం అందరిని దరఖాస్తు చేసుకోమనడం దేనికని ప్రశ్నించారు. ఇది బీసీబంధునా లేక బీఆర్ఎస్ కార్యకర్తలబంధునా అని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి అందించే విధంగా చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో లింగన్నపేట రమేష్, శ్రీధర్, అశోక్, భానుప్రసాద్, మేర శ్రీనివాస్, వైనాల శ్రీనివాస్, ఉట్నూరి కృష్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టీపీకి మూకుమ్మడి రాజీనామాలు

హస్తం పార్టీలో విలీనం ప్రక్రియపై
అసమ్మతిలో పార్టీ శ్రేణులు
త్వరలో బీఆర్ఎస్‌లో
చేరుతున్నట్లు ప్రకటన
జిల్లా అధ్యక్షులు
రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

నవతెలంగాణ - ములుగు



జిల్లాలోని వైఎస్ఆర్‌టీపీకి పార్టీ శ్రేణులు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా రామ సహాయం శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి పనిచేస్తే పార్టీ అధినాయకురాలు షర్మిలమ్మ కార్యకర్తలను, నాయకులను ఆరు నెలల నుంచి పట్టించుకోపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తల అభీష్టం మేరకు పార్టీకి ముకుమ్మడి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ నాయకురాలు షర్మిలమ్మ కార్యక్రమాలకు దూరంగా ఉండడం, పార్టీ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్న సందర్భంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో షర్మిలమ్మ పార్టీ నడపలేదని ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోయామని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు త్వరలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు అన్న తిరుపతి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు దుగ్యాల ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షుడు పాయం నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం నరసింహ, జిల్లా ఆదివాసి అధ్యక్షుడు ఎక్క సత్యం, జిల్లా కార్యదర్శి వలస శ్రీనివాస్, ములుగు మండల అధ్యక్షుడు కొండబోయిన దిలీప్, వెంకటాపురం మండల అధ్యక్షుడు బల్ల ప్రతాప్, గంగారం మండల అధ్యక్షుడు, కల్తీ సమ్మయ్య కొత్తగూడెం మండల అధ్యక్షుడు, ఎం సంతోష్, ఏటునాగారం యూత్ అధ్యక్షుడు కబ్బాక ఆకాష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష పరిధి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి : ఎస్టీయూ

నవతెలంగాణ - ములుగు



సమగ్ర శిక్ష పరిధిలో పని చేసే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులు నిర్వహించిన నిరసన దీక్షలో ఎస్టియూటిఎస్ ములుగు జిల్లా శాఖ బుదవారం సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులు దాదాపు 14 సంవత్సరాలు నుండి వెట్టిచాకిరి చేస్తూ చాలా తక్కువ వేతనం తో పనిచేసూ దుర్భర జీవితాలు గడుపుతున్నారని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా జాప్యం చేస్తూన్నారని అన్నారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర శిక్షలో పరిధిలో పనిచేసే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. వారికి ఆరోగ్య భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డులను కూడా మంజూరు చేయాలని సాధారణ ఉద్యోగుల మాదిరిగా మగ్ర శిక్ష ఉద్యోగులకు సెలవులను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, ములుగు మండల అధ్యక్షులు అజ్మీర దశరథ్, గోవిందరావుపేట అధ్యక్షులు జన్ను శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు బుధవారం వారి సమస్యల సాధనకై జిల్లా కేంద్రంలో నిరసన, ధర్నాలు చేసి, మహా ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జాక్ అధ్యక్షులు చల్లా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, కనీస వేతన స్కేల్ అమలు చేయాలన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్షాలో ఒప్పంద పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా 26 వేలకు పైగా కాంట్రాక్టు ఉద్యోగులు 15 ఏళ్లుగా సేవలందిస్తున్నారన్నారు. వెంటనే తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చారు. పీఆర్టీయూ, ఎస్టియు, టిపిటిఎఫ్, డిటిఎఫ్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొని మద్దతు తెలిపారు. ములుగు జిల్లా సమగ్ర శిక్షా జాక్ అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడ్య, ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, 9 విభాగాల్లో పనిచేస్తున్న సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఐఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, పిటిఐలు, కెజిబివి టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, మెసెంజర్లు దాదాపుగా 215 మంది ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

వట్టే జానయ్య యాదవ్‌ను విడుదల చేయాలి

నవతెలంగాణ-ములుగు

నల్గొండ జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్‌ను వెంటనే విడుదల చేయాలని బీఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ కుమార్,బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నం మోహన్ కుమార్ డిమాండ్ చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించ తలపెట్టిన ఛలో సూర్యాపేట కార్యక్రమానికి బయలుదేరుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ ,జిల్లా ఉపాధ్యక్షుడు,నాయిబ్రహ్మన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అన్నం మోహన్ కుమార్ , బీఎస్పీ యువజన సంఘం జిల్లా నాయకుడు నెరెళ్ళ శ్రీకాంత్ ను ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్‌కుమార్ మాట్లాడుతూ సూర్యాపేట స్థానిక ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మంత్రి, గుంటకండ్ల జగదీష్ రెడ్డి సూర్యాపేట లో రోజు రోజుకు నియంత వ్యవహరిస్తున్నారని అన్నారు. ఒక బీసీ నాయకుడు, యాదవ బిడ్డ అయిన జానయ్య యాదవ్ ను ఒకే రోజు అక్రమంగా 73 కేసులు పెట్టి, నేటికీ 4 రోజులు అవుతున్నా, ఇప్పటికీ అరెస్టు చూపక పోవడం ఏంటని ప్రశ్నించారు. జాణయ్యకు హాని జరిగితే, రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు.

'చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ-మహాదేవపూర్

ఇతర ప్రజా ప్రతినిధులు బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులైన మాకు అవమానానికి గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కాటారం మలహర్ మహా ముత్తారం మహాదేవపూర్ పలిమెల మండలాలలో నిర్వహిస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని అన్నారు. కాటారం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీసీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులైన తమకు సమాచారం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను బీఆర్ ఎస్ కార్యక్రమాల్లాగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ద్వారా చెక్కుల పంపిణీ నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. ఎంపీపీలు రాణిబాయి, సంతకాని సమ్మయ్య, కురుసం బుచ్చక్క, జెడ్పీటీసీ గుడాల అరుణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం సూరారం గ్రామం లోనిఎస్సీ కాలని లోని ఆంజనేయ స్వామి గుడి కమ్యూనిటీ హాల్‌కు రూ.5లక్షలు సిడీపీ నిధుల ద్వార మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు ఎస్సీ కాలనీ ఆంజనేయ ఆలయ కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వారు సమావేశమై మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారని తెలిపారు. శ్రీధర్‌బాబులకు తాము రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందెల కిష్టయ్య, గోల్కొండ రాజయ్య, కొయ్యల మల్లయ్య, దుర్గం బాలమల్లు, లేళ్ల చంద్రయ్య, కొత్తురి లచ్చయ్య, లేళ్ల అంకయ్య, జంగ సమ్మయ్య, లేళ్ల సాంబమూర్తి, కొత్తురి సంపత్ , లేళ్ల సమ్మయ్య, పంగంటి వెంకటస్వామి, కొయ్యల శ్రీను, కొత్తూరి సతీశ్, మల్కల అనిల్, చెన్నూరి మధు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పాలన నుంచి విముక్తి కల్పిద్దాం

బీజేపీ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జవహర్ లాల్

నవతెలంగాణ - ములుగు

ఎన్నో ఆశలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో అప్పుల కుప్పగా మారిందని, కుటుంబ పాలనకుల నుంచి విముక్తి కల్పించేందుకు ప్రజలు ఏకం కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కారు పోతుల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పట్వారి పల్లె గ్రామ యువజన సంఘానికి చెందిన 50 మంది బీజేపీ పార్టీలో చేరారు. ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్ నిరంకుశ పరిపాలనతో, ఉద్యోగులు నిరుద్యోగులు, రైతులు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటాడని అన్నారు. కాషాయ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, పార్లమెంటరీ కో కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మందల విజయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు మందల రమణారెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జింకల కృష్ణకర్ రావు, మండల ప్రధాన కార్యదర్శులు గూడెపు సంతోష్, కన్నబోయిన వీరేందర్, మండల యువమోర్చా అధ్యక్షుడు గంగుల రాజ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శులు తక్కెళ్ళపల్లి సుమన్ రావు, రవి రెడ్డి , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల తిరుపతి, మండల కోశాధికారి పైడాకుల మల్లేష్, కవ్వాల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షుడు గాదె అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గా చుంచు రవి

నవతెలంగాణ-ములుగు

మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర కమిటీలో ములుగు జిల్లాకు చెందిన చుంచు రవి ని నియమించినట్లు ఎంజేఎఫ్ జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ తెలిపారు. ఎంజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, గాదే రమేష్,మాదిగ,రాష్ట్ర స్థాయిలో పూర్తి కమిటీని నియమించిన లిస్టును విడుదల చేశారు. ఈ సందర్భంగా చుంచు రవి మాట్లాడుతూ ఎంజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ములుగు జిల్లాకు చెందిన నన్ను నియమించినందుకు మంద కృష్ణ మాదిగ , తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, గాదే రమేష్, ఎంజీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చుంచు అశోక్ మాదిగలకు కతజ్ఞతలు తెలిపారు. నా పేరు ప్రతిపాదించిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంజేఎఫ్ నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.మాదిగ జర్నలిస్టుల హక్కుల కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తామని ఎస్సి వర్గీకరణ లేకపోవడంతో ప్రభుత్వం నుండి వచ్చే పథకాల్లో ఉపకులాలైన మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంద కృష్ణ మాదిగ నాయత్వంలో ఏ పిలుపు నిచ్చిన ముందుండి మాదిగ జర్నలిస్టులు విజయవంతానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

నవతెలంగాణ - ములుగు

ఉపాధ్యాయుల బదిలీలపై హైకోర్టు స్టే ఎత్తివేసినందున ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన ఇచ్చిన హామీ మేరకు పదివేల ఎల్ఎఫ్ఎల్, హెచ్ఎం పోస్టులు, అప్గ్రేడెడ్ పండిట్, పిఈటి పోస్టులను సైతం ఈ షెడ్యూల్ లోనే ప్రమోషన్లు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - ములుగు

పార్టీ అధిష్టానం నిర్ణయాలను ఉల్లంఘిస్తే నిర్దాక్షిణ్యంగా క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావులు బీఆర్ఎస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కాకులమర్రి లక్ష్మణ్ రావు కు సూచించారు.బుదవారం హైద్రాబాద్ లోని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్ , మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మంత్రుల నివాసాలలో లక్ష్మణ్ రావు, బడే నాగజ్యోతి నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మర్యాద పూర్వకంగా వారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి అత్యధిక మేజార్టీతో గెలుపే లక్ష్యంగా ముందుకు పోవాలని సూచించారు. వారి వెంట గోవిందరావు పేట జడ్పీటిసి హరిబాబు,ప్రదీప్ రావు, జెగదీష్ తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్‌ను కలిసిన భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లును బుధవారం భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్యే సీతక్కఆశీర్వచనాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం లోని పస్రా గ్రామానికి చెందిన ములుగు జిల్లా రైస్ మిల్లరల్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ లక్ష్మి ప్రసన్న -సతీష్ కుమార్ కూతురు హిమన్విత వివాహం బుధవారం రాంపూర్‌లో జరిగింది. ఎమ్మెల్యే సీతక్క హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ రావు,మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ,సహకార సంఘం చైర్మన్ పాన్నల ఎల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కనతల బుజ్జి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, రావి నాగార్జున, సూది రెడ్డి జనార్ధన్ రెడ్డి, చెన్న లక్ష్మన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

గుడెప్పాడు ఎస్ఎస్ఆర్ గార్డెన్‌లో బోరిగం వినోద్ - పూజ వివాహం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే సీతక్క హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ రావు,మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ,సహకార సంఘం చైర్మన్ పాన్నల ఎల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కనతల బుజ్జి, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, రావి నాగార్జున, సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి, చెన్న లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామానికి చెందిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్ లక్ష్మి ప్రసన్న కుమార్తె (హిమన్విత- రాహుల్) వివాహం బుధవారం రాంపూర్‌లో జరిగింది. ములుగు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు జడ్పిటిసి తుమ్మల హరిబాబు, ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ఆశీర్వచనాలు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రానికి చెందిన కొమ్మినేని ఉపేంద్ర - కీబీశేబీ లక్ష్మీనారాయణ దంపతుల కుమారుడు భానుప్రశాంత్ - సుధాకీర్తిలత వివాహం బుధవారం ములుగు డీఎల్ఆర్ గార్డెన్‌లో జరిగింది. వివాహనికి హాజరైన సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా వధూవరులను ఆశీర్వదించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-రేగొండ

గోరికొత్తపల్లి మండలం చెన్నపూర్ గ్రామానికి చెందిన దుప్పటి సరోజన ఇటీవల ఆరోగ్య సమస్యతో బాధపడుతూ సొంతంగా వైద్యం చేయించుకుంది. బుధవారం భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు గండ్ర గౌతమ్ రెడ్డి సీఎం సహాయనిధి ద్వారా వచ్చిన రూ.24 వేల విలువైన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మాచపాక లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని ఓదార్చరు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మటిక సంతోష్ నాయకులు సాయిని ముత్యం మాచపాక రమేష్ రాజేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-కాటారం

మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో బుధవారం ముందస్తుగా రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాఖీ వేడుకల్లో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ, తమకు రక్షణగా ఉండాలన్నారు. అంతకు ముందు రాఖీ శుభాకాంక్షలు తెలియజేసి రాఖీ ముఖ్య ఆవిశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కషిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

నవతెలంగాణ-టేకుమట్ల

గ్రామాల్లో అసంఘటిత కార్యక్రమాలు నియంత్రించడానికి సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని గరిమిళ్ళ పల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మన ఊరు మన భద్రత కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ నల్లబెల్లి రమ రవీందర్ అధ్యక్షతన సీసీ కెమెరాల ఏర్పాటు పై స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఊరిలో 4 సీసీ కెమెరాలకు తగ్గకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు, దోపిడీలు జరగకుండా నివారించడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ-రేగొండ

ప్రమాదవశాత్తు భాగిర్తి పేట సబ్ స్టేషన్ లో ఆపరేటర్‌గా పని చేస్తున్న బందెల రాజబాబు(45) డ్యూటీలో ఉండి కింద పడి తలకు గాయమై మృతి చెందిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రేగొండ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన రాజబాబు రేగొండ మండలంలోని బాగిర్తి పేట సబ్ స్టేషన్ లో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఆరోగ్య సమస్యలు ఉండడంతో రాత్రివేళ తన కొడుకు సహకారంతో విధులు నిర్వర్తించే వాడు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున ఫీడర్ ట్రిప్ కావడంతో సరిచేసి తిరిగి వస్తున్న క్రమంలో కళ్ళు తిరిగి కిందపడిపోయాడు. దీంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాఖీ కట్టిన సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ములుగు ఎమ్మెల్యే సీతక్క బుధవారం రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ సీతక్కకు ఆడపడుచు కానుకగా రాఖీ పండుగ సందర్భంగా చీరలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, బీసీ సెల్ జిల్లా ప్రచార కార్యదర్శి రావి నాగార్జున, యూత్ నాయకులు కోరం రామ్మోహన్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి చెన్న లక్ష్మణ్, విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ చేయూత

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలంలోని యత్నారం గ్రామానికి చెందిన కోడి రాజు, అసోదుల శ్రీకాంత్, ఇటీవల మతి చెందగా బుధవారం మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహా ముత్తారం మండల్ కాంగ్రెస్ పార్టీఎస్టీ సెల్ అధ్యక్షుడు అనప వెంకటయ్య ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు పరామర్శించించి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్లకే పరిమితం కాకుండా వారి కష్టసుఖాల్లో కూడా పలు పంచుకుంటుందని, పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు వారి కుటుంబానికి ధీమా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీడం సుగుణ, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దల కిష్టయ్య, బండి రాజు, కోడి లచ్చయ్య, చిడం రాజేందర్, కోడి మాధకర్,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

మృతుల కుటుంబాలకు ప్రమర్శ

నవతెలంగాణ -మహాముత్తారం

మహముత్తరం మండలం లోని పోలారం గ్రామపంచాయతీ పరిధి లోని ఊట్లపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన బీసుల పోశయ్య ,పిట్టల ఎర్రక్క, వారి కుటుంబాలను బుధవారం మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, రాధారాపు స్వామి, మాజీ జెడ్పిటిసి రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అంబాల రాజబాబు, పోలారం గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర శ్రీకాంత్, మంద శ్రీనివాస్,వేల్పుల అర్జయ్య, పంగ మధుకర్, మంద సతీష్, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పరామర్శ

నవతెలంగాణ మహదేవపూర్

మహాదేవ్ పూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన జంగిలి రామన్న అత్త తాటికొండ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. బుధవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి...

మరొకరికి గాయాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన బాల్నే రాజయ్య(50) రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతిచెందాడు.బ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాల్నే రాజయ్య, బాల్నే బాపురెడ్డి ఇరువురు కలిసి మహారాష్ట్రలోని చింతలపల్లి గ్రామంలో తన బంధువుల చావు కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. పూసుకుపల్లి వద్ద ప్రమాదవశాత్తు బైక్ చెట్టుకు ఢీకొని రాజయ్య తలకు బలమైన గాయమై మృతిచెందాడు. బాపురెడ్డికి గాయాలవడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ రావు వెల్లడించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

నవతెలంగాణ - ములుగు

వర్కింగ్ జర్నలిస్ట్ లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనీ

జిల్లా కలెక్టర్,ఇలా త్రిపాఠి కి జర్నలిస్ట్ ల వినతి అందించారు. బుదవారం కన్నాయిగూడెం మండలకేంద్రంలోని వివిధ శాఖ ల మండల అధికారులతో స్థానిక ఎంపీడిఒ, కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండలం వర్కింగ్ జర్నలిస్ట్ లు జిల్లా కలెక్టర్ ను కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇంటి స్థలాలు, డబులు బెడ్ రూమ్, దళిత బంద్, గహలక్ష్మి, వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి జర్నలిస్ట్ లకు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన ప్రతిఒక్క జర్నలిస్ట్ కు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించేలా చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ లు కొయ్యల మహేష్, పి,సుధాకర్, డి,రాజు, ఎమ్డి, షాయక్, ఎస్,మల్లేష్, ఎస్,శ్యామ్, జె,దుర్గారావు, పి,నాగరాజు, వి,మధుకర్, కె,చిరంజీవి, దిశ, ఎస్,మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలం

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి

చందుపట్ల కీర్తి రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదలు కేంద్ర ప్రభుత్వం అందించే ఉజ్వల గ్యాస్ పథకంద్వారా గ్యాస్ సిలెండర్పై అందించే రూ. 400 సబ్సిడీని తెల్ల రేషన్ కార్డులేక పోవడం వలన కోల్పోతున్నారని, వెంటనే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలకు తెల్ల రేషన్కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్యాస్ పై రూ.200 తగ్గించిందన్నారు. అదేవిధంగా ఉజ్వల గ్యాస్ సిలెండర్పై రూ. 400 సబ్సిడీ ప్రకటించడం జరిగిందన్నారు. అయితేపది సంవత్సరాలుగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వక పోవడంతో కమర్షియల్ గ్యాస్లు వాడుతున్నారన్నారు. గ్యాస్ పైరూ. 200 కేంద్రం తగ్గిస్తే హర్షించేది పోయిబీఆర్ఎస్ విమర్శిస్తున్నారని, రాష్ట్ర నాయకులకు పేదలపై ప్రేమే ఉంటే పెంచిన కరెంటుబిల్లులు, ఇంటిపన్నులు, రిజిస్ట్రేషన్ ఫీజులుతగ్గించాలన్నారు. వెంటనే పేదలకు రేషన్ కార్డులు అందించి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు చదువు రాంచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మదుసుధన్రెడ్డి జంజర్ల సురేష్, బూర పద్మ, మల్లేష్ రాజు, కిరణ్, గణేష్, కొమురయ్య, రాకేష్ రెడ్డి, గణేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వైష్ణవి పాఠశాలలో రాఖీ వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి పాఠశాలలో ఒక రోజు ముందుగానే రాఖీ పండుగ వేడుకలు జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు విద్యార్థులచే ప్రత్యేకంగా రాఖీలు తయారు చేయిం చారు. విద్యార్థులు తమలోని సజనాత్మకత చాటే విధంగా అందమైన రాఖీలను తయా రు చేసి పాఠశాలలోని తోటి విద్యార్థుల చేతులకు కట్టి ఒక రోజు ముందుగానే రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బీఎల్‌వో కిట్లు పంపిణీ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు బీఎల్ఓ కిట్లను తాసిల్దార్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల విధులను నిర్లక్ష్యం తెలియకుండా ఎప్పటికప్పుడు అధికారుల ఆదేశాలను అమలు చేయాలన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించి ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.



మహీంద్రా ట్రాక్టర్లకు డిమాండ్ ఉంది : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ఆదర్శ గ్రూప్ వారి మహీంద్రా ట్రాక్టర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా నోవో 605డిఐ ట్రాక్టర్‌ను సర్పంచ్ శ్రీపతిబాపు బుధవారం మండల కేంద్రంలో ప్రారంభించారు. అనంతరం జరిగిన రైతు అవగాహన సభలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సెన్సార్ ఉపయోగించడంతో పాటు,రైతు వ్యవసాయ పనులకు అన్ని విధాలా సహాయపడుతుందని అన్నారు. మహీంద్రాట్రాక్టర్ల కూడా గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ ఉంటుందని అన్నారు.

ఆయిల్ ఫామ్ రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

నవతెలంగాణ-కురవి

ఆయిల్ ఫామ్ రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తుందని మరిపెడ అగ్రికల్చర్ డిఎ శోభన్ బాబు అన్నారు. బుధవారం సిరోలు మండలంలోని ఉప్పరగూడెంకు చెందిన రైతు రంజిత్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్క నుండి పంటచేతికి వచ్చేవరకు ప్రభుత్వం రైతులకు ఎన్నో రాయితీలు ఇస్తుందని తెలిపారు. నీటి వనరులు ఉన్న రైతులు రెండు ఎకరాల నుండి ఐదు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవాలని, పత్తి, మిరుప పంటల సాగుకు అయ్యే ఖర్చులో పావుల వంతు ఖర్చుతో ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చని, సాగులో ఎకరాకు లక్ష రూపాయల ఆదాయం వస్తుందని, రైతులు ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన పెంచుకొని నీటి వనరులున్న ప్రతి ఒక్కరూ సాగు చేసుకొని అధిక లాభాలు పొందడంతో పాటు ప్రభుత్వ నుండి వచ్చే ప్రోత్సాహకాలు అందుకోవాలని కోరారు. ఆయన వెంట అగ్రికల్చర్ ఏఓ మంజు ఖాన్, ఏఈఓ సుప్రియ రైతుబంధు కోఆర్డినేటర్ సముద్రాల శ్రీనివాస్‌లున్నారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
గురువారం 31 ఆగస్టు 2023
9

రాజయ్యకు మద్దతుగా బైక్ ర్యాలీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్ స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే టికెట్ మళ్లీ టి.రాజయ్యకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బైక్ ర్యాలీ చేపట్టారు. బుధవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో రాజన్న యువసేన నాయకులు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో నెల్లుట్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మెమోరాండం ఇచ్చి 1000 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రముఖులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు గట్టగాళ్ల శ్రీహరి, రాజన్న యువసేన జిల్లా అధ్యక్షులు బండి రాకేష్, నియోజకవర్గ యూత్ నాయకులు కమలేష్, మారపాక ప్రసాద్, రాజన్న యువసేన నాయకులు నల్ల విజయ్, నల్ల విల్సన్, నల్ల కిరణ్, నల్ల సుధీర్, పాకాల విజయ్, బొట్ల శ్రీనివాస్, కమలాకర్, కట్టేగళ్ల కర్నాకర్, దిలీప్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 8వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
మహబూబాబాద్ జిల్లా

తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్

తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని ఈ ఆర్ ఓ, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో 106 వరంగల్ తూర్పు నియోజకవర్గ ఏ ఈ ఆర్ ఓ తో కలసి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు గాను వాస్తవమైన ఓటర్ల జాబితా తయారు చేయుటకు ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న చర్యల గురించి ఆయన వివరించారు. అందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా కొత్త ఓటర్ల నమోదు: తొలగింపులు 1400 ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న పోలి కేంద్రానికి



అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు. గురించి ఈ సందర్భంగా ఆయన వివరించారు.

టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు



నవతెలంగాణ-సుబేదారి

టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టిఎన్జీవో భవన్ కలెక్టరేట్లో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ రావడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి పండుగను వేడుకలుగా జరుపుతున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు.ఉద్యోగులకు,వారి కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని తెలియజేశారు. ఆకుల రాజేందర్ మాట్లాడుతూ టీఎన్ జీ ఓస్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుతున్నామని మహిళా ఉద్యోగులు ఏ సమస్య వచ్చినా అన్నలుగా వారికి సంపూర్ణ అండదండలు అందిస్తున్నామని వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని మా ఉద్యోగ సోదరీమణులందరికీ ,వారి కుటుంబ సభ్యులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు టీఎన్జీవో యూనియన్ బాధ్యులు అందరికీ ,ఉద్యోగులందరికీ రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ , శ్యామ్ సుందర్,కత్తి రమేష్.లక్ష్మి ప్రసాద్,మహిళా సంక్షేమ అధికారి మధురిమ, జిల్లా నాయకులు సలీం ,శ్రీనివాస్, రాజమౌళి ,రాజ్యలక్ష్మి, జయంత ,పావని, శ్రీలత సరస్వతి , మంజుల, కల్పన, రజిత ,కళ్యాణి,ఇందిర ప్రియదర్శిని, మాధవి, మమత, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలలో రక్షాబంధన్ వేడుకలు



నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలం, ఖమ్మం హైవెలోని ఏకశిల సి. బి. ఎస్. ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ నందు సుమారు రెండు వేల మంది విద్యార్థులతో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు. బుధవారం పున్నేల్ ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, రక్షా బంధన్ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఇది సహదయంతో సర్వ మతాలు జరుపుకునే పండుగని అన్నారు. రక్షా కట్టే ముందు నీకు నేను రక్ష, నాకు నీవు రక్ష, మనం ఈ దేశానికి రక్ష అంటూ ధరిత్రి పై ప్రమాణం చేసి, ప్రకతిని, మానవాళిని ప్రత్యేకంగా మహిళా లోకాన్ని రక్షిస్తానని వాగ్దానం చేసే శ్రేష్టమైన పండుగ అని అన్నారు. అందరూ సోదరభావంతో కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని, తోటి భారతీయులందరికీ రక్షాలు కట్టి, శుభాకాంక్షలు తెలియజేయాలని హితవు పలికారు. అనంతరం ఉపాధ్యాయినిలు పాఠశాల పెద్దలకు, ఉపాధ్యాయులకు రక్షాలు కట్టగా, బాలికల చేత బాలురందరికీ రక్షాలు కట్టించి, భారీ రాఖీలను ప్రదర్శించి, వాటిని వక్షాలకు కట్టి, ప్రకతిని కాపాడుతామని వాగ్దానం చేసి, ఘనంగా ఆట, పాటలతో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. అటు పిమ్మట పాఠశాల విద్యార్థులు ఐనవోలు మండలంలోని కనక దుర్గ వద్ద ఆశ్రమ సేవకులకు, వద్దులకు, ఐనవోలు మల్లిఖార్జున దేవాలయ సిబ్బందికి, భక్తులకు, ఐనవోలు , మామునూరు రక్షక భట నిలయాలలోని సిబ్బందికి రక్షాలు కట్టి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల అడ్మిన్ ఇన్ చార్జ్ ఎం. డి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, ఉపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



కేవిపీఎస్ ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్ పై సర్వే



నవతెలంగాణ-సుబేదారి

కే వి పీ ఎస్ హనుమ కొండ జిల్లా లోని 49వ డివిజన్ నాగేంద్ర నగర్ లో 342 జీవో ప్రకారంగా 100 యూనిట్ల ఉచిత విద్యుత్ కరెంట్ అమలుపై కేవీపీ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేయడం జరిగింది. ఈ సర్వే ఉద్దేశించి కె వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సౌత్ మండల కమిటీ కార్యదర్శి దుడపక రాజేందర్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీలకు సంక్షేమ పథకాలలో అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనయని రాజేందర్ అన్నారు.అంతేకాకుండా గ్రేటర్ వరంగల్ లోని జి డబ్ల్యూ సి మున్సిపల్ వార్డులలో ఎస్సీ ఎస్టీలు ఉన్న ప్రాంతాలలో 100 ఉచిత యూనిట్ల కరెంటు అమలు కావడం లేదని అలాగే ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అలాగే ఎస్సీలు నివసిస్తున్న కాలనీలో కనీసం రోడ్లు డ్రైనేజీలు మిషన్ భగీరథ పైప్ లైన్లు అనేక రకాల సమస్యలు తో దళితులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అలాగే కేరళ ప్రభుత్వం అలాగే ఢిల్లీ ప్రభుత్వం ఇస్తున్న 300 ఉచిత యూనిట్లు అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు రేణిగుంట్ల చందర్ ,జ్యోత్స్న, విజయ, నవీన్ పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్-67వ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-హసన్పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం హసన్పర్తికి చెందిన విద్యార్థినీలు అండర్-14, అండర్-17 విభాగంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్-67వ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో పోటీలలో అండర్-17, అండర్-14 విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ విజయలక్ష్మీ, వ్యాయామ ఉపాధ్యాయురాలు కమలకుమారి, ఉపాధ్యాయులు తులసి, రాజకుమారి, శ్రీనివాస్, వినయ్కుమార్, అరుణ, క్రిష్ణవేణి, రమ, సరళ, శోభ, స్వజని, స్వేత, సిబ్బంది గోపి, అజగర్పాషా, తదితరులు పాల్గొన్నారు.



అన్నకు రక్ష చెల్లి తమ్ముడికి రక్ష అక్క

నవతెలంగాణ-నెల్లికుదురు

రాఖీ పండుగ అనేది దేశంలో ప్రతి ఒక్కరు చేసుకునే పండగ చిన్నప్పటి నుంచి ఎంతో మంచిగా కలిసిమెలిసి తిరిగి మళ్ళీ కలిసేదే రాఖీ పండుగ అదే రక్షాబంధన్. అన్నాతమ్ములు అక్క చెల్లెలు మధ్యలో అనురాగ బంధుత్వాలు పెంచేది రాఖీ పండగ పురాతనమైన పండుగలు చూసినట్లయితే శశి దేవి తన భర్త భర్త ఆయన ఇంద్రుడికి కూడా కట్టిందని యుద్ధానికి వెళ్లే రోజుల్లో పురుషులకు స్త్రీలు రక్షక ఆ రక్షగా ఉండేందుకు రక్ష బంధన్గా రాఖి కట్టేదని పురాతనలు అనేవారు ద్రౌపతి కూడా శ్రీకష్ణునికి అదేవిధంగా శ్రీకష్ణుడు సుదర్శన ప్రయోగం చేసినప్పుడు వేలు తెగితే రక్ష కట్టితే అప్పటినుండి శ్రీకష్ణుడు ద్రౌపదిని చెల్లిగా స్వీకరిస్తూ తను ఎప్పుడు రక్షిస్తూ ఉండేవాడని పురాణ కథలో కూడా తెలుస్తుంది. అదే విధంగా మరో చరిత్రలో కూడా చూస్తే గ్రీకు రాజు అయిన అలెగ్జాండర్ పురుషోత్తముడితో దాడికి దిగినప్పుడు అలెగ్జాండర్ భార్య అయిన తన భర్తను కాపాడమని చెప్పి పురుషోత్తముడికి రాఖీ కట్టి పసుపు కుంకుమ నిలిపాలని వేడుకుందట ఏది ఏమైనా అక్కా చెల్లెలు అన్నదమ్ముల మధ్య ప్రేమ అనుబంధాలు ప్రేమానుభూవు రాగాలు పొందించేందుకు ఈ రక్షాబంధన్ ద్వారా తెలుస్తుంది. రక్తసంబంధం అండి ఒకరి పట్ల ఒకరికి ప్రేమ మమకారం అనేవి పుట్టుకతోనే ఒకే గర్భసంచి పంచుకొని పుట్టినటువంటి వాళ్ల ప్రేమ ఎప్పటికీ తరగని తీరనిది వాళ్ళ మనసులో ఎప్పటికీ అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అలాంటి వాళ్లకు అడ్డుగా నిలకుండా వాళ్ళ అనురాగానికి ఆప్యాయతకు మీ వంతు తూర్పాటిని సంవత్సర కాలానికి సరిపడా అందించండి ఆరోజు చూడండి అన్నదమ్ముల అక్కచెల్లెళ్ల మధ్య వారి కళ్ళల్లో ఆనందం వారి కళ్ళలోకి చూస్తే కనిపించే విధంగా ఉంటుంది అలాగే కొంతమంది పట్టుదలకు మొండితనానికి వెళ్లి అన్నల దగ్గరికి చెల్లెలని తమ్ముళ్ల దగ్గరికి అక్కలని పంపించకుండా కట్టడి చేస్తుంటారు. పాపం శ్రీలు సున్నిత మనస్తత్వం కలిగిన వారు మెట్టిన ఇంట్లో ఉన్నప్పుడు పుట్టిన ఇంట్లో ఉన్నప్పుడు పల్లెత్తు మాట తప్పుగా మాట్లాడిన గుండె చీల్చేసినంత బాధ అనిపిస్తుంది. స్త్రీలకు అలాగే పుట్టిన ఇంట్లో అదే శ్రీ ఉంటే తన భర్తకు సంబంధించి ఒక మాట అవమాన పరిచినట్లు మాట్లాడినట్లయితే శ్రీ తన మనసు తట్టుకోలేక గుండె బద్దలైనంత వీలుగా గొడవపడతారు. అలాంటి ప్రేమ మనుషులు శ్రీలు అదే శ్రీ మెడలో తాళి కట్టిన వెంటనే పుట్టింటినంతా ప్రక్కన పెట్టేసి తన భర్త వెంట ఏడడుగులు తానై నడుస్తుంది. అలాగే పుట్టింటి జ్ఞాపకం వదిలి పెట్టలేక అవమాన తట్టుకోలేక గుండె కోతకు గురవుతూనే ప్రతినిత్యం కూడా తాను సేవలను అందిస్తూనే ఉంటుంది అలాంటి స్త్రీలను ఒకరోజు రాఖీ పౌర్ణమి పంపించే వారి ఆనందాన్ని మిగిల్చుకుందాం మీ తోటి వారికి ఆనందాన్ని పంచుతూ ఎప్పుడు మీ ఆనందంగా ఉండాలని కోరుకుంటూ అన్నా చెల్లెలకి అక్క తమ్ముళ్లకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.

రాఖీ స్వీట్ల ఏర్పాట్లు

నెల్లికుదురు మండల కేంద్రంలోఈ సందర్భంగానే రాఖీలకు కట్టే రక్షాబంధన్తో అందరూ ఆనందలతో ఉండాలని మండల కేంద్రంలో వ్యాపారులు అందరికి అందుబాటులో ఉండే విధంగా టెంట్లు వేసి అనేక రకాలైన రాఖీలు అనేక రకాలైన సీటు బండారాలు మిఠాయిలు రోడ్డుపై పెట్టి తోటి అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు మధ్యలో గట్టి అనుబంధాలను ప్రేమను పంచేందుకు ఈ రాఖీ పౌర్ణమి దీన్నే రక్షాబంధన్ అంటారు. రక్షాబంధన్ సందర్భంగా అందరికి అందుబాటులో మండల కేంద్రంలోని బస్టాండ్లో ఏర్పాటు చేశారు నెల్లికుదురు మండల కేంద్రం వ్యాపార సంస్థలు రాజస్థాన్ స్వీట్ హౌస్లో తక్కువ ధరలో దొరుకుతాయని తెలిపారు.

